

2వ పేజీలో...

### మావోయిస్టు అగ్రనేత గణపతి

# లొంగుబాటు..?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

దేశంలో నక్సలైట్ల ఏరివేత కార్యక్రమంలో భాగంగా 2024 జనవరి 1న ప్రారంభమైన ఆపరేషన్ కగార్ రెండు సంవత్సరాల కాలంలో 16రాష్ట్రాలు 200పైచిలుకు జిల్లాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న మావోయిస్టు పార్టీ దాని అనుబంధ సంఘాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రత బలగాలు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో ఊహించనిరీతిలో దండకారణ్యాలను


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం




వార్త

గురువారం 05, మార్చి 2026 16 పేజీలు


# మహోత్సవం ప్రారంభం

## రామయ్య పెండ్లికొడుకాయనే





2వ పేజీలో...


**భద్రాచలం, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో రామయ్య కల్యాణ పనులు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం స్వామి వారి సన్నిధిలో వసంతోత్సవం, డోలోత్సవం కార్యక్రమంలో శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ క్రతువులకు అర్చకస్వాములు అంకురార్పణ చేయగా.. బుధవారం హోలీ పౌర్ణమిని పురస్కరించుకుని క్రతువులను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ క్రమంలో సహస్ర ధారతో ప్రత్యేక స్నపనం నిర్వహించి స్వామి వారిని బేడా మండపంలో ప్రత్యేకంగా అలంకరిం చిన ఊయలలో ఆశీనులను చేసి 25 కళాశాలతో స్వామి వారిని అభిషేకం చేసి డోలోత్సవం, వసంతోత్సవం నిర్వహించారు. ముందుగా ప్రధాన ఆలయంలోని ధృవమూర్తులకు, ఆంజనేయ స్వామికి, లక్ష్మితాయారు అమ్మవారికి వసంతాన్ని శాస్త్రోక్తంగా చల్లి వసంతోత్సవ వేడుకను నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామచంద్రస్వామి వారి నవమి కళ్యాణ తలంబ్రాల తయారీకు బుధవారం దేవస్థానం శ్రీకారం చుట్టగా ఈ వేడుకకు మిథిలా ప్రాంగణం వేదికైంది.

- వసంతోత్సవ వేదికపై వైభవంగా కల్యాణ క్రతువులు..
- భక్తి పరవశంలో భద్రాద్రిమిథిలా ప్రాంగణంలో ముత్యాల తలంబ్రాల సందడి..
- రామనవమికి శుభారంభ శంఖారావం
- గులాబీ రంగులో తలంబ్రాల ప్రత్యేకత..
- తానీషా కాలం నాటి సంప్రదాయానికి సాక్ష్యంగా భద్రాద్రి
- సహస్రధార స్నపనంతో సీతారాముల అలంకారం..
- డోలోత్సవంలో దివ్య దర్శన భాగ్యం
- పసుపు కొమ్ములు దంచిన వైదిక సతీమణులు..
- మంగళ వాయిద్యాల మధ్య కల్యాణ కౌతుకం
- వడ్లతో పాదయాత్రగా వచ్చిన భక్తబృందాలు..
- భక్తి భావనతో తలంబ్రాల కలయిక
- 25 క్వింటాళ్ల తలంబ్రాల సిద్ధం..
- భక్తులతో నిండిన మిథిలా స్టేడియం ప్రాంగణం
- తిరువీధి సేవలో రామయ్య వైభవం..
- మేళతాళాలతో శ్రీరామ నామంతో మార్మోగిన భద్రగిరి
- ముత్యాల తలంబ్రాల కోసం ఆన్లైన్ సేవలు ప్రారంభం..



దొంగిలింపబడిన వెదురు

2వ పేజీలో...



# దమ్మపేట రేంజిలో.. అడవి దొంగలు

- ఖరీదైన వెదురు దారిమళ్ళింది
- ఓ రైతు తోటలో దొరికింది
- తానే దొంగతనం చేశానని ఒప్పుకోలు
- క్రిమినల్ కేసుకి అవకాశం లేదన్న రేంజర్
- రోజూ ఎన్నో జరుగుతుంతాయంటూ నిర్వేదం
- అటవీశాఖలో అసంతృప్తి సెగలు
- చిన్న లోపమున్నా సస్పెండ్ చేస్తున్నారంటూ ఆవేదన

అశ్వారావుపేట/ప్రభాతవార్త

దమ్మపేట అటవీరేంజి పరిధిలోని అచ్యుతాపురం బీట్ వెదురు ప్లాంటేషన్లో దొంగలు పడ్డ విషయం అందరికీ తెలిసిందే. రూ.90వేలకు పైగా ఖరీదైన 2మీటర్ల కొలతగల వెదురు బండిల్స్‌కి రెక్కలొచ్చి సమీపంలోగల ఓ నర్సరీ అవసరాలకు తరలిపోయాయి. నారంవారిగూడెం వద్ద పామాయిల్ తోటలో ఈ సరుకుని నాల్గురోజుల క్రితం అధికారులు కనుగొన్నారు. ఇదీ ఇప్పటిదాకా సాగిన నేపథ్యం. ఐతే దీనిపై అనేక




8వ పేజీలో...

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

# వార్త క్రికెట్ టోర్నమెంట్ సక్సెస్...

- ఐదు రోజులపాటు విజయవంతంగా క్రీడా పోటీలు
- చివరి రోజు రసవత్తరంగా ఫైనల్ మ్యాచ్
- గెలుపు బావుటా ఎగురవేసిన పోలీస్ జట్టు
- వరుసగా నాల్గవ సారి కూడా ఖాకీల జట్టు విజయం...
- విజేతలకు బహుమతులు అందజేసిన డిఎస్పీ, వార్తా ఆర్ఎం

కొత్తగూడెం మార్చి 4 ప్రభాతవార్త :

వార్త దినపత్రిక ఆధ్వర్యంలో పత్రిక 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గత నెల 28వ తేదీ నుండి స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్లో వార్తాపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న వార్త మెగా విఐపి క్రికెట్ టోర్నమెంట్ బుధవారంతో ముగిశాయి. చివరి రోజు పోలీస్ వర్సెస్ పవర్ జెన్ జట్ల మధ్య రసవత్తరంగా ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ పోటీలను





## రామయ్య పెండ్లికొడుకాయనే ...

### మొదటి పేజీ తరువాయి..

రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ భక్త బృందాలు వడ్లను తమ గోటితో వలిచి ఆ వడ్లను తమ శిరస్సుపై ధరించి పాదయాత్రగా వచ్చి భద్రాచలం చేరుకున్నారు. వీరు ముందుగా భద్రగిరి ప్రదక్షణ చేసి మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేసిన వేదికకు వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.క్రతువులో భాగంగా ఉత్తర ద్వారం వద్ద పసుపుకొమ్ములు దంచే కార్యక్రమం నిర్వహించారు. వైదిక బృందం సతీమణులు పసుపు కొమ్ములు దంచి పసుపును తయారు చేశారు. అనంతరం అత్తర్, గులాల్, బుక్క, పసుపు, కుంకుమ, పన్నీర్ వంటి సుగంధ ద్రవ్యాలతో తలంబ్రాలను మహిళలు సిద్ధం చేసారు. కళ్యాణాలలో వాడే తలంబ్రాలు పసుపు రంగులో ఉండటం సహజం కానీ ఒక్క భద్రాద్రి క్షేత్రంలో ఈ సీతారాముల కల్యాణానికి మాత్రమే తలంబ్రాలు గులాబీ రంగులో ఉండటం ఇక్కడి ప్రత్యేకత. తానీషా కాలం నుండి ఈ సాంప్రదాయంకు కొనసాగుతుంది. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, పండితుల వేదమంత్రోచ్ఛరణల మధ్య ఈ కార్యక్రమం కొనసాగింది. డోలోత్సవం, వసంతోత్సవంతో రామయ్యను పెళ్ళికొడుకును చేసినట్లుగా భక్తులు భావిస్తారు. పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం భక్తులను అందరిని స్వామి వారి తలంబ్రాలు కలపడానికి అనుమతించడంతో ఒక్కసారిగా భక్తులతో మిథిలా స్టేడియం ప్రాంగణం అంతా భక్త జనంతో నిండిపోయింది. మొదటి రోజు 25 క్వింటాల తలంబ్రాలను సిద్ధం చేశారు. సాయంత్రం శ్రీస్వామి వారికి తిరువీధి సేవను వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు, సర్పంచ్ పూనెం కృష్ణదొర, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

**-ముత్యాల తలంబ్రాల కొరకు ఆన్‌లైన్ సేవలు ప్రారంభం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణంలో వినియోగించే ముత్యాల తలంబ్రాల కొరకు ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసుకునేందుకు సేవలు ప్రారంభించడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు తెలిపారు. ముత్యాల తలంబ్రాల ప్యాకెట్‌లు భద్రాద్రిటెంపుల్. తెలంగాణ.జీవోవి.ఇన్ ద్వారా బుక్ చేసుకున్న వారికి శ్రీరామనవమి అనంతరం పంపడం జరుగుతుందని, ప్యాకెట్ ధర రూ.60గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ధరను కొరియన్, పోస్టల్ రుసుముతో కలిపి నిర్ణయించినట్లు తెలిపారు.



## గుప్తనిధుల కోసం తవ్వకాలు

### ఆలస్యంగా వెలుగుచూసిన ఉదంతం

**చంద్రుగొండ ప్రభాతవార్త**

మండలకేంద్రం చంద్రుగొండలోని ఇద్దరు రైతులకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధుల తవ్వకాలు చేసిన ఉదంతం ఆలస్యంగా బుధవారం వెలుగుచూసింది. వివరాలిలా ఉన్నాయి. చంద్రుగొండలోని రైతులు మరకాల దుర్గారెడ్డి, మరకాల కృష్ణారెడ్డి అన్నదమ్ములకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఈ ఏడాది పత్తి సేద్యం చేశారు. పంట చేను మధ్యలో వేపచెట్టు కింద కాలభైరవ విగ్రహం ఉంది. విగ్రహాన్ని పక్కకు జరిపిన గుర్తు తెలియని వ్యక్తులు పెద్ద ఎత్తున తవ్వకాలు చేశారు. అనంతరం గోతిని పూడ్చేశారు. కొంతకాలం క్రితం జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. కాలభైరవుడి విగ్రహాన్ని వెలికిల పడేశారు. ఇది గమనించిన రైతులు భయంకంపితులైయ్యారు. ఈ అంశం ఆ నోట ఈ నోట చర్చనీయంశంగా మారింది. శ్రీనగర్ కాలనీకి సమీపంలో జరిగిన ఈ సంఘటనపై పోలీసులు విచారణ జరిపి నిందితులను శిక్షి ంచాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## దమ్మపేట రేంజిలో అడవిదొంగలు

### మొదటి పేజీ తరువాయి..

అనుమానాలు అటవీశాఖనుంచే వ్యక్తమవడం ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది. ఈ దొంగతనానికి పాల్వద్ద ప్రైవేటు వ్యక్తులకు ఇంటిదొంగలే ఎవరో సహకరించారనేది వారి అభియోగం. వారి ఆవేదనలో ఎంత నిజముందో చెప్పడానికి మనకు ఆధారాలుండవు కానీ.,ఇంటిదొంగని రక్షించడానికి అందుతున్న సహాయ సహకారాలపై మాత్రం అనుమానిస్తున్నారు. పేరు చెప్పడానికి ఇష్టపడని కొందరు సిబ్బంది ఇలాంటి వాదనలతో మానసికంగా నలిగిపోతున్నారు. తమ విషయంలోనైతే చిన్నతప్పు జరిగినా తక్షణం శాఖాపరచర్యలు తీసుకుని ఇబ్బంది పెట్టే పరిస్థితులుంటే.,తాజా అచ్యుతాపురం దోపిడీ విషయంలో మీనమేషాలు లెక్కిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సరే ఇందాక చెప్పుకున్నట్లు ఇందులో వాస్తవాలు ఉండొచ్చు ఉండకపోవచ్చు. కానీ ఈ అటవీరేంజిల్లో సిబ్బంది మధ్యన ఏదో అంతర్గీన సంఘర్షణ జరుగుతున్నదని మాత్రం పసిగట్టవచ్చు. సరే పేర్లు చెప్పడానికి ముందుకు రాని సిబ్బంది మనోగతాన్ని కాస్త పక్కన పెడితే.,ఇది క్రమశిక్షణ ఉండే యూనిఫాం డిపార్ట్‌మెంట్. అంత తొందరగా ఎవరూ బయట పడరు. ఐతే చాలామంది మధన పడుతున్నారు. ఒకరికి ఒకలా మరొకరికి మరోలా ఆశ్రితపక్షపాతం చూపుతున్నారనేది వారి ఆవేదన. ఇవన్నీ నిజాలని చెప్పడం మా అభిమతం కాదుగానీ.,ఉన్నతాధికారులు ఇలాటి అంతర్గత సమస్యలపై ఆరాతీయాల్సిన అవసరం ఉంది. అసలేంజరుగుతుందోతో ఎఫ్ఆర్ఓ స్థాయి నుంచీ ఆపైన వారంతా కిందిస్థాయి సిబ్బందిని కూర్చోబెట్టి మాట్లాడితే శాఖాపర అవస్థలు ఎదురుకాకుండా చూసుకోవచ్చు. ఇలాంటి చిన్నచిన్న సంఘటనలే పెద్దవవుతాయి. అశ్వారావుపేట ఎస్ఐ శ్రీనివాస్ విషయంలో ఏం జరిగిందో మనమంతా చూశాం. ఆ దుర్ఘటన ఈరోజుకీ కంటనీరుపెట్టిస్తుంది. అంతటి తీవ్రనేపధ్యంతో దమ్మపేట రేంజిలోని సమస్యలను పోల్చడంలేదు గానీ ఎందుకైనా మంచిది అధికారులు దృష్టి పెట్టాలి.

**దొంగిలించిన వారిపై కేసు పెట్టాం : రేంజర్ శ్రీనివాస్**

దీనిపై దమ్మపేట రేంజి ఆఫీసర్ శ్రీనివాస్ నుంచి ప్రభాతవార్త వివరాలు తీసుకున్నది. దొంగిలింపబడిన వెదుర్ని రికవరీ చేశామని, బాధ్యులైనవారిపై పిఓఆర్ చేశామన్నారు. ప్రాపర్టీ విలువ రూ.90వేల దాకా వచ్చిందని, దీన్ని పాల్వంచ ఎఫ్‌డిఓ వద్దకు పంపుతున్నామని, పెనాలిటీల విషయంలో ఆయనదే తుది నిర్ణయమన్నారు. ఇది థెఫ్ట్ కదా క్రిమినల్ చర్యలుండగా అని అడుగగా "రోజూ అడవిలో ఏదోరూపంలో ఇలాంటి సంఘటనలు మామూలే కదా" అని శెలవిచ్చారు.

## అంబులెన్స్ కోఆర్డినేటర్లతో డిఎంహెచ్ఓ సమావేశం



**కొత్తగూడెం, మార్చి 4 ప్రభాతవార్త:**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లా కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ బుధవారం సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లాలోని 102, 108 అంబులెన్స్ వాహనాల కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో 102, 108 అంబులెన్స్ సేవలను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలను సురక్షి త ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గ్రామీణ, దూర ప్రాంతాల్లో కూడా వాహనాలు సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే ఆయా పరిధిలో అంబులెన్స్ వాహనాలను సిద్ధంగా ఉంచి గర్భిణీలు, బాలింతలు, ఇతర అత్యవసర రోగులకు తక్షణ సేవలు అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 102, 108 జిల్లా కోఆర్డినేటర్లు డిపిఎంఓ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగుబాటు..?

### మొదటి పేజీ తరువాయి..

చుట్టుముట్టి జల్లెడ పట్టడంతో అతలాకుతలమైన మావోయిస్టులు ఎదురుకాల్పుల్లో వందల సంఖ్యలో మృతి చెందగా, లొంగుబాటు పర్వంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల ముందు, పోలీస్ అధికారుల ముందు వేల సంఖ్యలో లొంగుబాట్లు కొనసాగుతునే ఉన్నాయి. ఏరివేత కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీలకు చెందిన అగ్రనేతలతో పాటు ప్లాటూన్ దళాల నాయకులు లొంగి పోయారు. కొద్దిరోజుల క్రితమే ఆపరేషన్ కగార్ 2 ప్రారంభం కావడం 2026మార్చి 31 గడువు ముంచుకొస్తుండడంతో ఇంక దండకారణ్యంలో ఉన్న మావోయిస్టుల లొంగుబాట్ల కోసం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు లొంగిపోయిన వారితో కసరత్తులు ప్రారంభిం చారు. ఆ దశలోనే తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని సారంగపూర్‌కు చెందిన ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రెండు, మూడు రోజుల్లో ఢిల్లీ కేంద్రంగా కేంద్ర ప్రభుత్వ నేతల ముందు లొంగిపోనున్నట్లు విశ్వసనీయ సమాచారం..? దశాబ్దాల తరబడి అప్పటి పీపుల్స్ వార్ ఇప్పటి మావోయిస్టు పార్టీలో ఉద్యమంలో ముఖ్యనేతగా కొనసాగుతూ అడవిలో ఉన్న విప్లవపార్టీలన్నింటిని ఒకటిగా చేసి మావోయిస్టు పార్టీగా ఏర్పడ్డాక గణపతి తొలి ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆయన సారధ్యంలో ఎంతో మంది మావోయిస్టు అగ్రనేతలు అనేక రాష్ట్రాల పరిధిలో విప్లవోద్యమాలు కొనసాగించారు. వయోభారం మీద పడడంతో కొంతకాలంగా ముప్పాల లక్ష్మణరావు నేపాల్ దేశంలోని సురక్షిత ప్రాంతంలో ఉన్నట్లు కొంతకాలంగా ప్రచారం కొనసాగుతుంది. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో లొంగిపోయిన పలువురు మావోయిస్టు అగ్రనేతలు సహకారంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఢిల్లీలో లొంగిపోనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ అత్యంత ముఖ్యమైన ఘట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, పోలీస్ ఉన్నతాధికారుల సమక్షంలో లొంగిపోతారని సమాచారం. ఏదిఏమైనప్పటికి దశాబ్దాల విప్లవోద్యమంలో దేశంలో అనేక రాష్ట్రాల్లో సమాంతర ప్రభుత్వాలను నడిపించిన అగ్రనేత కరీంనగర్ గడ్డపై పుట్టిన ఉద్యమబిడ్డ మావోయిస్టు పార్టీ అనేక ఆటుపోట్లను ఎదుర్కొని సంఖ్యాబలం తగ్గిపోయి చెట్టుకొకరు, పుట్టకొకరుగా మిగిలిన ఈ తరుణంలో ఇక దండకరణ్యాలను షెల్టర్ జోన్ చేసుకుని ఉద్యమాలకు ఇక అవకాశాలు లేకపోవడంతో లొంగిపోతున్న మావోయిస్టు అనుచరగణం బాటలోనే తాను వయోభారంతో పార్టీ ఈ దశలో ఉన్న చరమాంకంలో లొంగిపో తానని.. ఆయనవ ఉద్యమచరిత్రలో ఏనాడు కలలోనైన ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి ఊహించుకోలేకపోవచ్చు...? ఆయన లొంగుబాటుతో ప్రభుత్వాలు విధించిన గడువుకు రానున్న 25రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో ఈ అగ్రనేత లొంగుబాటు ఏమేరకు ఎంత ప్రభావం చూపుతుందో.. వేచిచూడాలి.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు...

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 4 ప్రభాతవార్త:**

జిల్లాలో బుధవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. గణితశాస్త్రం పేపర్-2బి, వృక్షశాస్త్రం పేపర్-2, రాజకీయ శాస్త్రం పేపర్-2 పరీక్షలు జిల్లాలోని 37 కేంద్రాల్లో నిర్వహించబడ్డాయి. మొత్తం 8,805 మంది విద్యార్థులకు గాను 8,584 మంది హాజరై, 221 మంది గైర్హాజరయ్యారు. ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు.

## కామంతో కళ్లుగప్పిన 'సంక్షేమ' అధికారి!

**వసతి గృహ మహిళా వర్కర్‌పై వార్డెన్ అసభ్య ప్రవర్తవిధుల పేరుతో వేధింపులు..**

**చిత్రహింసలుమహిళా సంఘాలను ఆశ్రయించిన బాధితురాలు**

**ఇల్లందు ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఘటన.. కేసు నమోదు**

*ఇల్లందు అర్బన్, మార్చి 04, ప్రభాతవార్త:*

వసతి గృహంలోని విద్యార్థులకు, సిబ్బందికి తండ్రిలా అండగా ఉండాల్సిన ఓ వార్డెన్ కామంతో కళ్లుగప్పి గతి తప్పాడు. తన బిడ్డలా చూసుకోవాల్సిన మహిళా వర్కర్‌పై కన్నేసి, ఆమెను లోబర్చుకోవడానికి శతవిధాలా ప్రయత్నించిన ఘటన ఇల్లందు మండలంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వేధింపులు భరించలేక..వసతి గృహంలో పనిచేస్తున్న మహిళ పట్ల సదరు సంక్షేమ అధికారి గత కొంతకాలంగా అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు. ఆయన వేధింపులను ఆమె తిరస్కరించడంతో, కక్షగట్టిన వార్డెన్ విధుల పేరుతో ఆమెను మానసికంగా, శారీరకంగా చిత్రహింసలకు గురిచేయడం ప్రారంభించాడు. వార్డెన్ వేధింపులు మితిమీరడంతో భరించలేకపోయిన బాధితురాలు, చివరకు మహిళా సంఘాలను ఆశ్రయించి తన గోడును వెళ్లబోసుకుంది.పోలీస్ స్టేషన్‌కు చేరిన పంచాయతీబాధితురాలి విన్నపంపై తక్షణమే స్పందించిన దిశా హుమన్ ప్రొడక్షన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ నాయకులు ఈ విషయాన్ని ఇల్లందు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. బాధితురాలితో కలిసి వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సీతాకుమారి, జిల్లా అధ్యక్షురాలు రెంటపల్లి మాధవి లత, భోగ లక్షి ్మ, కుంటాల దుర్గ తదితరులు బాధితురాలికి మద్దతుగా నిలిచారు.వార్డెన్‌పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు: సమ్మిరెడ్డి ఎస్సై "పట్టణంలోని ఎస్సీ హాస్టల్ వార్డెన్‌పై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేము ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశాము. విచారణ ప్రారంభించాం. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం."

## అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని మహదేవపురం గ్రామానికి చెందిన



పూసం పొట్టయ్య అనే వ్యక్తికి చెందిన పూరిల్లు బుధవారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది ఇంట్లో అకస్మాత్తుగా మంటలు చెల రేగడంతో బయటకు పరుగులు తీశారు సమాచారాన్ని భద్రాచలం ఫైర్ స్టేషన్ కి అందించడంతో అగ్నిమాపక శకటం వచ్చి మంటలను అదుపు చేసింది ఈ అగ్ని ప్రమాదంలో ఇంట్లో ఉన్న దుస్తులు వంట సామాగ్రి ధాన్యం సర్వం అగ్నికి ఆహుతి అయ్యాయి

## చత్తీస్గడ్ లో కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ వాహనం బోల్తా పలువురు కూలీలకు గాయాలు

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల సరిహద్దు చత్తీస్గడ్ రాష్ట్రంలోని చంద్రి గూడెం గ్రామ సమీపంలో కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ వాహనం బుధవారం ప్రమాదవశాత్తు బోల్తా కొట్టింది దీంతో ట్రాలీలో ఉన్న పలువురు కూలీలకు గాయాలయ్యాయి



క్షతగాత్రులను దుమ్ముగూడెం పిహెచ్సికి తరలించారు అందులో తీవ్ర గాయాల పాలైన నలుగురిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు చతిస్గడ్ రాష్ట్రం నుండి మిర్చి కోతలకు దుమ్ముగూడెం మండలానికి కూలి పనుల నిమిత్తం వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది

## 16 లీటర్ల నాటుసారాయి పట్టివేత

*భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :*

నాటుసారా రవాణా సమాచారం మేరకు భద్రాచలం కొత్త మార్కెట్,



భగవాన్ దాస్ కాలనీ ఏరియాలో వాహన తనిఖీలు నిర్వహించిన కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం ద్విచక్ర వాహనం మీద తరలిస్తున్న (16) లీటర్ల నాటు సారాయి పట్టుకుని భగవాన్ దాస్ కాలనీకి చెందిన వేముల వెంకన్న అను వ్యక్తి మీద కేసు నమోదు చేసినట్టు ఎస్ ఐ గౌతమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో సిబ్బంది రామకృష్ణ గౌడ్, హబీబ్ పాషా, గురవయ్య, సుమంత్ పాల్గొన్నారు.

## మానసిక క్రుంగుబాటుతో. .ప్రాణం తీసుకున్న మహిళ..

*కొణిజర్ల మార్చి 04 ప్రభాత వార్త :*

మానసిక క్రుంగుబాటుతో,మతి స్థిమితం కోల్పోయి పురుగుల మందు సేవించి ప్రాణాలు తీసుకొన్న ఘటన బుధవారం మండల పరిధిలో, తనికెళ్ళ గ్రామంలో చోటు చేసుకొన్నది. కుటుంబ సభ్యులు, పోలీసు వారు తెలిపిన వివరాల ప్రకారం.. తనికెళ్ళ గ్రామానికి చెందిన నంద్యాల



ధనలక్షి ్మ(వయసు 50) మంగళవారం నాడు ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుండి ఏటో వెళ్లినట్లు, చుట్టపక్కల వారి వద్దకు వెళ్ళిందేమోనని ఫోన్లు చేసి వెతికినా ఆచూకీ దొరకక పోవడంతో కుటుంబ సభ్యులు గురువారం ఉదయం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసారు. బుధవారం నాడు అదే గ్రామ సమీప గంగెడ్ల సమీపంలో మృత్యువాత చెంది కనిపించడం జరిగింది.మృతురాలికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు గత 8నెలల క్రితం మృతి చెందడంతో, మానసిక కుంగుబాటు బాధతో పురుగుల మందు త్రాగి మృతి చెందినట్లు గుర్తించారు.బుధవారం మధ్యాహ్నం భర్త వెంకటేశ్వర్లు,కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు ఎస్సై సూరజ్ కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యాశాలు మార్చురీకి తరలించారు.

## మృతదేహాలు లభ్యం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి04:*

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మల్లేపల్లి పార్కు ఇంటెక్ వెల్ వద్ద గోదావరిలో దిగి స్నానం చేస్తూ గల్లంతైన ఇద్దరు వ్యక్తుల మృతదేహాలు బుధవారం లభ్యమయ్యాయి. మణుగూరు మండలంలోని పద్మగూడెం గ్రామానికి చెందిన పద్దం ప్రసాద్(35), గుండి నాగేశ్వరరావులు(40) హోలీ పండుగ సందర్భంగా మంగళవారం మల్లేపల్లి పార్క్ వద్ద స్నానానికి గోదావరిలోకి దిగిలోతు ఎక్కువగా ఉండటంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గోదావరిలో గల్లంతయ్యారు. ఈ విషయం తెలిసిన వెంటనే మణుగూరు సిఐ పాటి నాగబాబు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని వారి కోసం గజ ఈతగాళ్ళు తో పాటు ఫైర్ డిపార్ట్ మెంట్ వాళ్ళతో కలిసి గోదావరిలో గాలింపు చర్యలు చేపట్టగా బుధవారం గుండి నాగేశ్వరరావు, పద్దం ప్రసాద్ ల మృత దేహాలు లభ్యం అవ్వటంతో వెంటనే పోస్టుమార్టం కోసం తరలించారు. ఇందులో పద్దం ప్రసాద్ సింగరేణి ఉద్యోగి కాగా గుండి నాగేశ్వరరావు ప్రైవేటు డ్రైవర్ గా పని చేస్తున్నట్లు పోలీస్ లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## యువకుడిపై కత్తితో దాడి ముగ్గురిపై కేసు నమోదు,రిమాండ్ కు తరలింపు.

*తిరుమలాయపాలెం, మార్చి 04(ప్రభాత వార్త)*



బాకీ పైసలు ఇవ్వలేదని యువకుడిపై కత్తితో దాడిచేసిన ముద్దురిని బుధవారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. మండల పరిదిలోని బీరోలు గ్రామానికి చెందిన కుందూరు ఉదయ్ అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు బాకీ పైసలు ఇవ్వలేదని మంగళవారం కత్తితో దాడిచేసి గాయపరిచారని ఉదయ్ తండ్రి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ విచారణ చేపట్టి దాడికి పాల్పడ్డ ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచారు. ప్రస్తుతం ఉదయ్ ఖమ్మం ప్రవేట్ ఆసుపత్రి ఐసియులో చికిత్స పొందుతున్నట్టు పోలీసులు తెలిపారు.

## వ్యవసాయ క్షేత్రంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు ఆలస్యంగా వెలుగుచూసిన ఉదంతం

*చంద్రుగొండ ప్రభాతవార్త*

మండలకేంద్రం చంద్రుగొండలోని ఇద్దరు రైతులకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధుల తవ్వకాలు చేసిన ఉదంతం ఆలస్యంగా బుధవారం వెలుగుచూసింది. వివరాలిలా ఉన్నాయి.



చంద్రుగొండలోని రైతులు మరకాల దుర్గారెడ్డి, మరకాల కృష్ణారెడ్డి అన్నదమ్ములకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఈ ఏడాది పత్తి సేద్యం చేశారు. పంట చేను మధ్యలో వేపచెట్టు కింద కాలభైరవ విగ్రహం ఉంది. విగ్రహాన్ని పక్కకు జరిపిన గుర్తు తెలియని వ్యక్తులు పెద్ద ఎత్తున తవ్వకాలు చేశారు. అనంతరం గోతిని పూడ్చేశారు. కొంతకాలం క్రితం జరిగిన ఈ సంఘటన అలస్యంగా వెలుగుచూసింది. కాలభైవుడి విగ్రహాన్ని వెలికిల పడేశారు. ఇది గమనించిన రైతులు భయంకంపితులైయ్యారు. ఈ అంశం ఆ నోట ఈ నోట చర్చనీయంశంగా మారింది. శ్రీనగర్ కాలనీకి సమీపంలో జరిగిన ఈ సంఘటనపై పోలీసులు విచారణ జరిపి నిందితులను శిక్షి ంచాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## తాళ్లమడ వద్ద రోడ్డు ప్రమాదం... గుర్తు తెలియని వ్యక్తి మృతి...

*సత్తుపల్లి మార్చి 4 ప్రభాతవార్త*

మండల పరిధిలోని తాళ్లమడ గ్రామం వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీస్ లుతెలిపిన వివరాలు ప్రకారం సతుపల్లి మండలం తాళ్ళమడ గ్రామ శివారు లో జరిగిన ఆక్సిడెంట్ లో గుర్తు తెలియని వ్యక్తి సుమారు 60 సం.లు, మృతుడు నీలం రంగు టీషర్ట్, నీలం నిక్కరు ధరించి వున్నాడు, నలుపు రంగు, మృత దేహం



ప్రస్తుతం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చ్రి నందు కలదు. వివరాలు తెలిసిన వారు పోలీస్ స్టేషన్ నందు సమాచారం ఇవ్వగలరు. ఎస్ హెచ్ ఓ సత్తుపల్లి పిఎస్ ఫోన్ నెంబర్ 87126 59168 కు తెలుపగలరు.

# పర్ణశాల దేవాలయంలో డోలోత్సవం

**- శ్రీరామ నవమి కోసం తలంబ్రాలను కలిపిన భక్తులు**





దుమ్ముగూడెం ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల లో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవాలయము నందు బుధవారం డోలోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా తొలుత విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం రక్షాబంధనం లక్ష్మి ్మ నారాయణ ఆవాహనం చేసుకొని పదిమంది ముత్తైదువుల తో పసుపుకొమ్ములు కొట్టిచ్చే కార్యక్రమం ఆ చూర్ణంతో స్వామివారికి అమ్మవారికి సమర్పించారు అనంతరం తిరుమల కు సంబంధించిన భక్త బృందం చేతుల మీదగా పర్ణశాల విచ్చేసిన యాత్రికులు చేతులు మీదగా స్వామి వారి యొక్క శ్రీరామనవమి కళ్యాణానికి తలంబ్రాలను కల్పించారు మూలమూర్తులకు ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకము ఉత్సవ తిరుమంజనము నిర్వహించి స్వామివారిని పెళ్ళికొడుకుని చేయడం జరిగింది స్వామి వారి యొక్క తిరువారాధన భక్తులకు విశేష ప్రసాద నివేదన తదితర కార్యక్రమాలను ఆలయ వేద పండితులు నిర్వహించారు సాయంత్రం స్వామివారి యొక్క తిరువీధి సేవా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారులు అనేకమంది భక్తులు పర్ణశాల గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు


– బైండోవర్ కేసులు నమోదు చేస్తామని పోలీసుల హెచ్చరిక

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలోని అనధికారంగా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే చర్యలు చేపడతామని దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య హెచ్చరించారు ఇసుక రవాణాకు అధికారులు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని అనధికారికంగా ఇసుకను రవాణా చేస్తే బైండోవర్ కేసులు నమోదు చేసి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని ఆయన ఇసుక అక్రమ రవాణా దారులను హెచ్చరించారు.

# పూనెం హరీష్ తోటి విద్యార్థులకు స్ఫూర్తి

**- ఐటిడిఏ పీఓ బి.రాహుల్**

భద్రాచలం ప్రభాతవార్త : నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆదివాసి యువకుడు పట్టుదలతో, ఏకాగ్రతతో మొక్కవోని దీక్షతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి యూనివర్సిటీ ఆఫ్ న్యూఢిల్లీలో ఎల్ఎల్ బిలో సీటు సంపాదించి లా కోర్స్ చేస్తున్న పూనెం హరీష్ తోటి విద్యార్థులకు స్ఫూర్తి నింపడానికి మార్గదర్శకుడిగా నిలవడం చాలా సంతోషమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. బుధవారం తన చాంబర్లో టేకులపల్లి మండలం సంపత్ నగర్ గ్రామానికి చెందిన పూణేం హరీష్ న్యూఢిల్లీ యూనివర్సిటీలో లా కోర్సు సీటు సంపాదించాడని ఆయన అన్నారు. ఈ విద్యార్థి పదవ తరగతి వరకు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల గంగారం, ఇంటర్మీడియట్ ఏఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఖమ్మం, డిగ్రీ గౌట్ డిగ్రీ కాలేజ్ ఖైరతాబాద్ లో చదువుకొని



యూనివర్సిటీ ఆఫ్ న్యూఢిల్లీలో ఎల్ఎల్బి కోర్స్ చదువుతున్నాడని, అతను లా కోర్స్ చదవడానికి ఐటీడీఏ ద్వారా ప్రోత్సాహకంగా 30 వేల రూపాయల చెక్కును అతని తండ్రికి అందించడం జరిగిందని అన్నారు. చెక్కు అందించిన అనంతరం అతని తండ్రిని అభినందిస్తూ ఖాళీ సమయంలో క్రింది తరగతి విద్యార్థులకు తప్పనిసరిగా మీ బాబు యొక్క ప్రతిభను తోటి పిల్లలకు తెలియజేసి చదువు పట్ల మక్కువ కలిగేలా స్ఫూర్తి నింపేలా చూడాలని అన్నారు. తల్లిదండ్రుల మీద ఆర్థిక భారం మోపకుండా నెలకు కొంత ఆర్థిక వెసులు బాటు చేసుకోవడానికి ప్రయత్నించేల మీ బాబుకు సూచించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, విద్యార్థి తండ్రి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## 16 లీటర్ల నాటుసారాయి పట్టివేత..

**- టీవీఎస్ జూపిటర్ బైక్ స్వాధీనం..**

**- ఒకరి అరెస్ట్**

**భద్రాచలం,క్రైమ్ ప్రభాతవార్త:** నాటుసారా రవాణా సమాచారం మేరకు భద్రాచలం కొత్త మార్కెట్, భగవాన్ దాస్ కాలనీ ఏరియాలో వాహన తనిఖీలు నిర్వహించిన కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం ద్విచక్ర వాహనం మీద తరలిస్తున్న (16) లీటర్ల నాటు సారాయి పట్టుకుని భగవాన్ దాస్ కాలనీకి చెందిన వేముల వెంకన్న అను వ్యక్తి మీద కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ గౌతమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో సిబ్బంది రామకృష్ణ గౌడ్, హబీబ్ పాషా, గురవయ్య, సుమంత్ పాల్గొన్నారు.




# గిరి మార్ట్‌లో పనిచేయడానికి ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక

**- ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్**

**భద్రాచలం ప్రభాతవార్త :** ఐటీడీఏ ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభించబోయే గిరి మాల్ట్ లో వివిధ పోస్టులలో పనిచేయడానికి ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఆదేశాల మేరకు వ్యాపార లావాదేవీలలో అవగాహన మరియు అనుభవం గల వర్కర్లను ఎంపిక చేయడానికి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం ఐటిడిఏ ప్రాంగణంలోని వై టి సి లో త్వరలో ప్రారంభించబోయే గిరి మాల్ట్ లో ఇంటర్మీడియట్ మరియు ఆపైన విద్యార్హత గల మహిళలకు సేల్స్ అసోసియేట్, క్యాషియర్, స్టాక్ అసిస్టెంట్ పోస్టుల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించగా భద్రాచలం లోని స్థానికంగా ఉన్న 15 మంది యువతి యువకులు హాజరయ్యారని అన్నారు. వారిని ఒక్కొక్కరిని పిలిచి వారి యొక్క అనుభవము మరియు అవగాహన ద్వారా ఎంపిక



చేయడం జరుగుతుందని అన్నారు. ఆసక్తిగల యువతీ యువకులు ఈ పోస్టులలో పనిచేయడానికి ఇంకా ఎవరైనా ఉంటే ఐటీడీఏ కార్యాలయంలోని భవిత సెల్ నందు సంప్రదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పివిటిజి అధికారి గన్యా, జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## లైన్మెన్ దివాస్ సందర్భంగా ఘన సన్మానం

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం వద్ద బుధవారం లైన్మెన్ దివాస్ సందర్భంగా విద్యుత్ శాఖలో సేవలందిస్తున్న లైన్మెన్లకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఈ రాజారావు పాల్గొని లైన్మెన్ల సేవలను కొనియాడారు. ఎండలు, వానలు, తుఫానులు అనే తేడా లేకుండా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో లైన్మెన్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.విద్యుత్ అంతరాయాల సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసే లైన్మెన్ల సేవలు అమూల్యమని అన్నారు. వారి కష్టాన్ని గుర్తించి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా లైన్మెన్లు మాట్లాడుతూ, ప్రజల సహకారంతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్స్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్స్, లైన్ ఇన్స్పెక్టర్స్, లైన్మెన్స్, అసిస్టెంట్ లైన్మెన్స్, జూనియర్ లైన్మెన్స్, ఆ ర్టిజెన్స్, అన్మెండ్ వర్కర్స్,విద్యుత్ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఫిజికల్ టెస్ట్ ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు ప్రవేశాలు

**- ఐటిడిఏ పిఓ బి.రాహుల్**

**భద్రాచలం ప్రభాతవార్త:** దారిద్ర రేఖకు దిగువనున్న గిరిజన బాలబాలికలకు 2026 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో నాలుగో తరగతి చదువుతున్న బాలురు మరియు బాలికలు 9 నుండి 11 సంవత్సరాల మధ్య జన్మించిన వారికి మోడల్ క్రీడా పాఠశాలల్లో వివిధ ఫిజికల్ పరీక్షలు నిర్వహించి సెలెక్ట్ అయిన వారికి ఐదవ తరగతిలో ప్రవేశం కల్పించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం తన ఛాంబర్ లో క్రీడా పాఠశాలలలో 5వ తరగతి ప్రవేశాల బ్రోచర్ ఆవిష్కరణ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ మరియు పిడి,పిఈటీలతో కలిసి ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ భద్రాచలం పరిధిలో కిన్నెరసాని క్రీడా పాఠశాల (బాలురు) - 40 సీట్లు, కచనపల్లి క్రీడా పాఠశాల (బాలికలు) - 40 సీట్లు కేటాయించడం జరిగిందని, ఈ పాఠశాలల్లో చదివే గిరిజన విద్యార్థినీ విద్యార్థులకుఉచిత స్పోర్ట్స్ కిట్లుట్రాక్ సూట్లు, షూస్ ప్రత్యేక పోషకాహారంప్రతిరోజు గుడ్డు మరియు పండురాత్రి భోజనంలో చికెన్ కర్రీ, చపాతిక్యారెట్, కీర, దోస, బీట్‌రూట్ వారానికి రెండుసార్లు మటన్ అలాగే ప్రతిరోజుఉదయం 5:30 నుండి 8:00 వరకు గ్రౌండ్ యాక్టివిటీ, ఉదయం 9:45 నుండి సాయంత్రం 3:30 వరకు తరగతులు,సాయంత్రం 4:00 స్నాక్స్, సాయంత్రం 4:00 నుండి 6:00 వరకు గ్రౌండ్ యాక్టివిటీ,రాత్రి 7:30 నుండి 9:30 వరకు సూపర్వైజర్ స్టడీ ఉంటుందని,విద్యార్థులకు క్రీడలతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టిప్రభుత్వ ఉద్యోగాల్లో 2 క్రీడా కోటా ఉంటుందని అన్నారు.కిన్నెరసాని,కాచనపల్లి క్రీడా పాఠశాలల నుండి ఆర్చరీ, అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్ క్రీడలలో 50 మందికి పైగా జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి బొల్లి గోపాలరావు, ఏ ఎస్ ఓ ఎస్. నాగేశ్వరరావు,కొమరం వెంకటనారాయణ,బండ రాంబాబు,పీడీలు ఎస్. బాలసుబ్రమణ్యం, పి. రాంబాబు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో ఆరోగ్యం..జరభద్రం..!

**తేలికపాటి ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి.**


**రోజుకు మూడు నుంచి ఐదు లీటర్ల నీరు తీసుకోవాలి.**

**మధ్యాహ్నం 12 నుంచి 5 గంటలలోపు రోడ్లపైకి రావద్దు.**

**పిల్లలు వృద్దులు జాగ్రత్త.**

ఏన్కూరు,మార్చి 04, ప్రభాతవార్త :

ఎండలు ముదురుతున్నాయి.వేసవిలో పిల్లలు..మధ్య వయసు ఉన్నవారు నీరసం అవుతున్నారు.ఇక వృద్ధుల పరిస్థితి చెప్పాల్సిన పని లేదు.మీరు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుంటే వడ దెబ్బ బారిన పడాల్సిన పరిస్థితి వస్తుంది.అప్రమత్తతో ఉంటూ..సరియైన జాగ్రత్తలు పాటిస్తే..ఎండాకాలంలోనూ ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవని వైద్యులు చెబుతున్నారు.వేసవిలో ఎదురయ్యే సమస్యలు..తీసుకోవలసిన జాగ్రత్తలపై డాక్టర్ల సూచిస్తున్న సూచనలపై ప్రత్యేక కథనం.రోజు తక్కువగా...రోజు ఆహారంలో తక్కువలో తక్కువగా400 గ్రాములు పం డ్లు..కూరలు ఉండేలా చూసుకోవాలి.పీచు కనీసం 25 గ్రాములు అంటే ఒక ని మ్మకాయ పరిమాణంలో తీసుకోవడం తప్పనిసరి.ఇది కేవలం 5 గ్రాములకు మించి పోవడం లేదని నిపుణులు చెబుతున్నారు.శరీరములోకి పీచు చేరక పోవడం వల్ల కొవ్వు పెరిగి ఊబకాయకి దారితీస్తుంది.ఇది చివరికి రక్త పోటు మధుమేహానికి కారణం అవుతుంది.కేవలం సమతుల్యమైన ఆహార తీసుకోకపోతే పదిమందిలో ఏడుగురికి మధుమేహం బారిన పడుతున్నట్లు సర్వేలు చెబుతున్నాయి.వ్యాధులకు దూరంగా...వేసవిలో డయేరియా.. వడదెబ్బ..ఊపిరితిత్తులు స మస్యలు అధికంగా ఉంటాయి.ఆస్తమాతో బాధపడేవారు జాగ్రత్తలు తీసుకో వాలి.ఇలాంటి సమయంలో ఆవగింజలు కషాయం తీసుకుంటే దగ్గు..ఆయా సం..గొంతు నొప్పిని పోగొట్టడంలో పనిచేస్తాయి.ఇక ఉసిరి..దృష్టి బలహీనత నుంచి బయట పడేస్తుంది.బొప్పాయి పండు..జీర్ణకోశ కాక కడుపునొప్పి..వాన్తులు..తదితర వాటిని అరికడుతుంది.తులసి ఆకులు..కషాయం వల్ల జలుబు..దగ్గు..జ్వరానికి మంచిది.అలాగే జీలకర్ర శరీరానికి తగిన వేడి ఇవ్వడమే కాకుండా తేమను అందిస్తోంది. వేడి పదార్థాలు వద్దు...చిరుధాన్యాలైన రాగులు.. కొర్రలు..గింజలు..సజ్జలు సామలు.. ఆరోగ్యకర ఆహారమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.జొన్న ఆహా రం లో కాల్షియం ఉంటాయి.వేసవిలో కండరాలు వంటి సహజ సమస్యలకు పరి ష్కారం చూపుతుంది.నువ్వులు తగిన కాల్షియం..మాంగనీస్..ఇనుప ఖ నిజాలు అందుతాయి.భోజనం తర్వాత నువ్వులు తినడం ద్వారా సరిపడా తేమ సమకూరుతుంది.వేరు శనగతో గుండెకు మేలు..వేడి కాఫీ..టీలు అప్పటికప్పుడు హాయిని స్తాయేమో కానీ..ఎదుర్కొనే శక్తిని ఇవ్వవు.అందుకే తేనె నిమ్మరసం కలిపిన గోరువెచ్చని నీరు తాగితే వేడి సమస్యలతో పాటు శరీరం ముడతలు పడకుండా కాంతివంతంగా కనిపిస్తుంది.చిలకడ దుంపలు..చక్కటి పోషకాహారం తగిన మోతాదులో తీసుకుంటే కా ర్బన్ హైడ్రే డ్స్ తో పాటు పీచు విటమిన్ ఎ..సి లు శరీరానికి అందుతాయి. ఉడికించిన చిలకడ దుంపలపై కాస్త మిరియాల పొడి..ఉప్పు కలిపి తింటే లవణాలతో పాటు తక్షణ శక్తిని అందిస్తుంది.దుంప జాతి ఆహారం..శీతాకా లంలో ఎంతో శక్తిని ఇవ్వడమే కాక వేడిని తగ్గిస్తాయి.వేడిగా ఉంది కదా అని.. చాలామంది ఉదయం వేళల్లో వ్యాయామానికీ అంత ప్రాధాన్యత ఇవ్వరు. దీనివలన చురుకుతనం తగ్గుతుంది.ఈ తరుణంలో 45 నిమిషాల నుంచి.. ఒక గంట సమయం వ్యాయామం అవసరం.మరీ ముఖ్యంగా ఎముకల ప టుత్వానికి ఎండ అవసరం.కనీసం 15 నిమిషాలు సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి.రోజు ఐదు లీటర్ల నీటిని తీసుకోవాలి.అలాగే దుమ్ము పట్టే చేతులు..ముఖం..కాళ్లు..రోజు మూడు సార్లు శుభ్రం చేసుకోవాలి.వేసవిలో అందుబాటులో ఉన్న ఆకుకూరలన్నీ అవసరమైన యాంటీ ఆక్సిడెంట్లు అందిస్తాయి.100 గ్రాముల పాలకూరలో 28 మిల్లీగ్రాముల విటమిన్ సి ఉంటుంది. కావలసినంత ఐరన్ అందుతుంది.ఇక 100 గ్రాముల తోటకూరలో మాంసకృతులు నాలుగు గ్రాములు..విటమిన్లు 99 మిల్లీగ్రాములు..కాల్షియం 397 మిల్లి గ్రాములు ఉంటాయి.గోంగూర..కరివేపాకు కూడా ఈ కాలంలో మేలు చేసేవే.రోజు తినే ఆహారంలో 400 గ్రాముల కూరగాయలు..పళ్లు ఉండేలా చూసుకోవాలి.ఆకుకూరలే మేలు...ఎండాకాలం అనగానే ఎక్కువగా చెమటలు పట్టడం స ర్వ సాధారణం..అందువల్ల శరీరంలోని వేడి బయటికి వెళ్లి చల్లగా మారడా నికి ఆస్కారం ఉంటుంది.వృద్ధుల్లో రక్తప్రసరణ తక్కువగా ఉండడంతో చెమ టలు పట్టవు.అలా వేడి శరీరంలో ఉండిపోవడంతో వడదెబ్బ తగిలే అవకా శం ఉంది.వయసు మళ్ళిన వారిలో ఎక్కువమందికి మధుమేహం..రక్త పోటు వంటి సమస్యలు ఉంటాయి.అందుకోసం వాడే మందుల వల్ల చెమటలు ప ట్టే తత్వం తక్కువగా అవుతుంది.ఇదే సమయంలో కొందరు మూత్రానికి ఎ క్కువసార్లు వెళ్లాల్సి వస్తుంటుంది.ఇలా శరీరంలో నీటిని కోల్పోతారు.హృద య సంబంధిత ఒణుకుడు వ్యాధులు ఉన్నవారు వాడే మందుల కారణం గాను శరీరానికి చెమట పట్టే గుణాన్ని కోల్పోతారు.మానసిక సమస్యలతో బాధపడే వారిలో ఈ ఇబ్బంది ఉంటుంది.మూత్రానికి ఎక్కువసార్లు వెళ్లాల్సి వస్తుందనే ఉద్దేశంతో నీరు తక్కువగా తాగుతారు.అలా చేయడంవల్ల అధిక సార్లు వడదెబ్బకు గురవుతారు.వృద్ధులు వేసవి కాలంలో తప్పక నేత దుస్తు లు ధరించాల్సి ఉంటుంది.అవి కూడా వదులుగా ఉండాలి.వీలుంటే గదిని చ ల్లగా ఉండేలా జాగ్రత్త పడాలి.తలనొప్పిగా ఉన్న..కళ్లు తిరిగిన..వాంతులు.. అవుతున్న అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి.ఈలోగా ఓ ఆర్ఎస్ త్రాగించి..దీంతో పాటు కొబ్బరి నీళ్లు అందిస్తే.. శరీరానికి అవసరమై న లవణాలు అందుతాయి.పలచని మజ్జిగ..తేలికగా అరిగే ఆహారము..ఎక్కువగా ద్రవపదార్థాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.అప్రమత్తంగా ఉండాలి... ఎండలో గంటలపాటు ప్రయాణం చేసేవారు.. పనులపై బయటి తిరిగేవారు అప్రమత్తంగా ఉండాలి. మాంసాహారము.. మసాలాలు.. ఉప్పు.. నూనెలు..శరీరంలోని నీటి శాతాన్ని తగ్గిస్తాయి. మజ్జిగ ఎక్కువగా తీసుకోవాలి. అల్లం.. కోతిమీర.. పుదీనా వేసుకుంటే శరీరాన్ని చల్లగా ఉంచుతాయి. ఎండలు.. వడగళ్లు.. ప్రభావంతో మనిషి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుంది. పెద్దలు రోజుకు ఐదు లీటర్ల నీటిని తాగాలి.వృద్ధులు.. చిన్నపిల్లలు.. గర్భిణీలు ఎక్కువ సమయం ఎండలో ఉంటే వడ దెబ్బ తగిలే ప్రమాదం ఉంటుంది. తాజా పండ్లు.. పండ్ల రసాలు.. ద్రవ పదార్థాలు తీ సుకుంటే మంచిది.



## వివో ఏ ల కు ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలి

**పనికి తగిన ప్రతిఫలం దక్కాలి**

**వివోల సంఘం నేత**

**సింగరేణి వీవోఏ ల నూతన సంఘం ఏర్పాటు**

కారేపల్లి మార్చి 4 ప్రభాతవార్త

వివో ఏ లకు ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని పనికి తగిన ప్రతిఫలం దక్కాలని గ్రామాలలో సంఘాల బలోపేతం, మహిళల అర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామ సమాఖ్య సహాయకుల(వీవోఏ ) వీవోఏల సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు బొడ్డుపల్లి వసంత, ఈసం నాగమణి లు ఆవేదన వ్యక్తం చేశారు. బుదవారం కారేపల్లిలో సింగరేణి మండల వీవోఏ లు కొత్తగా సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘం ద్వారా వీవోఏ ల సమస్యలు పరిష్కారంకు కృషి చేయటంతో పాటు సెర్ప్ ప్రాజెక్టు ద్వారా ఇచ్చే ఆదేశాలను వెంటనే అమలు చేయటానికి కృషి చేస్తామన్నారు. వీఏవో లకు ప్రభుత్వమే పూర్తి వేతనాలు చెల్లించాలని కోరారు. అనంతరం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షురాలి గా బొడ్డుపల్లి వసంత, కార్యదర్శిగా ఈసం నాగమణి, కోశాధికారిగా చీకూర్తి సుజాత లను ఎన్నకున్నారు. అనంతరం సంఘ బాధ్యులు సింగరేణి మండల ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు కు వినతి ప్రతం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాళ్లు పీ.మమత, బీ.సింధుజ, వై.కళ్యాణి, పి.రమాదేవి, జీ.మోహన్, టీ.లలిత, కే.వెంకటేశ్వర్లు, కే.మంగతాయి, ఎన్.అనూష, సీహెచ్. లక్షి ృ. పీ.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ నిధులు ఒక కోటి 50 లక్షలు మండలానికి మంజూరు

**జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు**

కారేపల్లి మార్చి 4 ప్రభాతవార్త

ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి నిధులలో సింగరేణి మండలనికి ఒక కోటి యాభై లక్షల నిధులు సీసీ రోడ్లకు మంజూరు అయ్యాయని సింగరేణి మండల జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అన్నారు. కారేపల్లి లో బుధవారం మాట్లాడుతూ సింగరేణి మండల అభివృద్ధి మా లక్ష ్యంగా పనిచేస్తున్నామన్నారు రాబోయే రోజుల్లో మండల అభివృద్ధికి



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో ఎంపీ రఘురాం రెడ్డి కృషితో మరిన్ని నిధులు తీసుకురా అన్నట్లు తెలిపారు.ఇటీవల సింగరేణి మండలం లో పర్యటించిన ఎంపీ కు మండలంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు ప్రతిపాదించిన నిధులలోరేగుల గూడెం 7 లక్షలుబజ్యా తండా 10 లక్షలుభాగ్యనగర్ 4 లక్షలుఅప్పాయి గూడెం 9 లక్షలుబోటి తండా 5 లక్షలుచీమలపాడు 5 లక్షలుపాత కమలాపురం 10 లక్షలుచిన్న మడం పల్లి 15 లక్షలుదుబ్బతండ 5లక్షలుగిద్దవారిగూడెం 5 లక్షలుమాదారం 10 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా మాణిక్యారం14 లక్షలుకమలాపురం 5 లక్షలుకారేపల్లి18.50 లక్షలురావోజి తండా 14 లక్షలుమంగలి తండా 5 లక్షలుపేరుపల్లి5 లక్షలురేలకయలపల్లి 5 లక్షలుసీతారాంపురం 5 లక్షలుసూర్యాతండ 5 లక్షలుఉసిరికాయలపల్లి 5 లక్షలు రోడ్లకు నిధులు విడుదలయ్యాయి అన్నారు. సింగరేణి మండలంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా నిలబడాలన్నది మా లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

## నంబూరు మధు సేవలు చిరస్మరణీయం

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించిన లయన్స్ సభ్యులు**

**ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోపండ్లు బ్రెడ్స్ మజ్జిగ పంపిణీ**

వైరా టౌన్ మార్చి 4 (ప్రభాతవార్త)


వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నంబూరి మధుసూదన్ రావు జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బ్రెడ్స్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ చలువాది నగేష్ లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు, మాట్లాడుతూ సేవా సిద్ధాంతాలను ఆచరణలోనికి తేవాలని ఉద్దేశంతో లయనిజంలో ప్రవేశించిన మధు అంచలంచెలుగా ఎదిగి జోన్ చైర్మన్ రీజియన్ చైర్మన్ వంటి బాధ్యతలు నిర్వర్తించి అనేక ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారని వారు అన్నారు. 2022.23 వి డి జి 2 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఘనవిజయం సాధించటం ఆయన నాయకత్వానికి సేవాస్ఫూర్తికి నిదర్శనమని వారు అన్నారు.ఇంతటి గొప్ప సేవా చరిత్ర కలిగిన నంబూరు మధు మన మధ్య లేకపోవడం నిజంగా అత్యంత బాధాకరమని కాని వారి సేవలు వారి ఆశయాలు ఎప్పటికీ నిలిచే ఉంటాయని వారన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఆయన సేవ స్ఫూర్తి ఎందరికో ఆదర్శనీయమని ఉంద్రు శ్యాంబాబు తెలిపారు. వారితో గడిపిన క్షణాలను లయన్స్ క్లబ్ సభ్యులు గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్న మాధురికి పదివేల రూపాయలను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, లగడపాటి ప్రభాకర్ రావు అందించారు ఈ జయంతి వేడుకల్లో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, కోశాధికారి గద్దె నీరజ, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, రాయపూడి వెంకటేష్, కొల్లా రాంబాబు, నంబూరి శ్రీనివాసరావు, మిట్టపల్లి వెంకటరమణ, నంబూరి రామారావు, ముళ్ళపాటి సీతారాములు, సుగ్గలమాధవి, కాటేపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కొత్త లింగాల విద్యుత్ సబ్ స్టేషన్ లో ఘనంగా లైన్మెన్ దివాస్ సిబ్బందిని సత్కరించిన ఏఈ శ్రీనివాసులు

**కామేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కొత్త లింగాల విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ ఎన్. శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా లైన్మెన్ దివాస్



నిర్వహించారు. ఈ సందర్భంగా వో అండ్ ఎం సిబ్బందినిశాలువా కప్పి ఘనంగా సత్కరించారు. వారి సేవలను ప్రశంసించారు. జ్ఞాపికను సైతం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ కొండ నరసింహారావు, లైన్ ఇన్స్పెక్టర్లు వి. మధు, సుధా శ్రీనివాస్, లైన్మెన్ ముడిక శ్రీనివాస్, అసిస్టెంట్ లైన్మెన్లు బి. నాగేశ్వరరావు, ఎం. సురేష్, బి. కుమార్, రామ్ చందర్, జూనియర్ లైన్మెన్ నాగరాజు, సిబ్బంది బద్రు, అనంత బాబు, వో అండ్ ఎం సిబ్బంది, ఆర్టిజెన్లు తదిత రులు పాల్గొన్నారు.

## కొత్త లింగాలలో విద్యుత్ ఉద్యోగులు అవినీతి నిరోధక ప్రతిజ్ఞ

**కామేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కొత్త లింగాల విద్యుత్ సబ్ స్టేషన్ లో ఉద్యోగులు బుధవారం సమిష్టిగా అవినీతి నిరోధక ప్రతిజ్ఞ చేశారు. లైన్మెన్ దివాస్ కార్యక్రమం అనంతరం ఏఈ ఎన్. శ్రీనివాసులు సారధ్యంలో ఉద్యోగులు, సిబ్బంది అవినీతి నిరోధక ప్రతిజ్ఞ చేశారు. ప్రతి విద్యుత్ విని యోగదారుడికి



సమగ్రమైన నిస్పాక్షి కతతో అవినీతిరహిత, సత్ప్రవర్తన తో కూడిన సేవ చేస్తామని, విద్యుత్ సంస్థకు చెందిన అన్ని రకాల ఆస్తులు కాపాడుట వాటి భద్రత నిర్వహణ, విధినిర్వహణ ను అత్యంత శ్రద్ధతో నిస్పాక్షి కతో అవినీతి రహితంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎక్కడ లంచం తీసుకోనని ఇవ్వనని, సంస్థలో ఆదర్శంగా నిలుస్తానని, విధి నిర్వాహనను నిజాయితీగా పారదర్శ కంగా నిర్వహిస్తానని ఎటువంటి అవినీ తికి పాల్పడనని ఆత్మ సాక్షి గా వారు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ రూపంలో ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ కొండ నరసింహారావు, లైన్ ఇన్స్పెక్టర్లు వి. మధు, సుధా శ్రీనివాస్, లైన్మెన్ ముడిక శ్రీనివాస్, అసిస్టెంట్ లైన్మెన్లు బి. నాగేశ్వరరావు, ఎం. సురేష్, బి. కుమార్, రామ్ చందర్, జూనియర్ లైన్మెన్ నాగరాజు, సిబ్బంది బద్రు, అనంత బాబు, వో అండ్ ఎం సిబ్బంది, ఆర్టిజెన్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ డైరీలు ఆవిష్కరించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు తాత మధు.

**తాత మధుకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షులు వీరన్న.**

**తిరుమలాయపాలెం, మార్చి 04(ప్రభాత వార్త)**

ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాత మధు నాలుగు మండలాల మండల అధ్యక్షులతో కలిసి పార్టీ నూతన 2026 డైరీ, క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. అనంతరం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. తాత మధు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్, బీజేపీల కుట్రలను ఎదుర్కొంటూ, కేసీఆర్ నాయకత్వంలో పార్టీని క్షేత్రస్థాంయిలో బలోపేతం చేసేలా కార్యకర్తలు ఐక్యంగా కదలాలని ఈ సందర్భంగా తాత మధు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నలుగు మండలాల పార్టీ



నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలు వర్ధిల్లాలి..సిపిఎంఎల్ మాస్ లైన్

**కొనిజర్ల మార్చి 04 ప్రభాత వార్త :**

మండలం ఎల్లన్నగర్ గ్రామంలో బుధవారం నాడు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ గ్రామ కమిటీ కార్యదర్శి గండికోట రమేష్ అధ్యక్షతన జరిగిన. కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ పదో వర్ధంతి సభ ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ నాయకులు పాశం అప్పారావు మాట్లాడుతూ తెలంగాణ మట్టి మాగానాల్లో నుంచి ఖమ్మం జిల్లా పోరాట కొగిళ్లలో నుంచి విప్లవశక్తిగా శ్రమిం చి అంకితమయ్యాడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్. 50 సంవత్సరాల అజ్ఞాత జీవితం. విద్యార్థి ఉద్యమ పోరాట మైదానాలు నుంచి. అడవి పొత్తిళ్లలో ఎదిగి సాయదళపతిగా నిర్మాణ కర్తగా. సుమారు 26 సంవత్సరాలు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. సమాజంలో వివిధ రంగాల్లో వస్తున్న మార్పులు గురించి ఎప్పటికప్పుడు అధ్యయనం చేసేవాడు మారిన పరిస్థితులకు అనుగుణంగా మన ఎత్తుగడలను విధానాలను తగిన విధంగా ఎలా అభివృద్ధి చేసుకోవాలో మార్చుకోవాలో తీవ్రంగా ఆలోచించేవారు. కామ్రేడ్ రవన్న ఆశించిన స్వాసించిన సోషలిస్టు సమాజం స్వప్నం నూతన ప్రజాస్వామిక ఆశయం ఉన్నతమైనది. సాధించాల్సిన కర్తవ్యం గా మిగిలే ఉంది. అనింది సాధించే క్రమంలో కమ్యూనిస్టు ఉద్యమం అనేక క్లిష్ట పరిస్థితులను సైదాంతిక పిడివాదాలను ఎదుర్కొంటుంది మరోవైపు మతోన్మాదం పాసింజం మితవాద అభివృద్ధి నిరోధక విధానం దేశ ఆర్థిక రాజకీయ సాంస్కృతిక సామాజిక రంగాలపై స్వైర విహారం చేస్తున్నది దేశంలో పెట్టుబడిదారీ విధానం తిరుగుతున్నది కార్పొరేట్ సామ్యం ఆదిపత్యం చెలాయిస్తున్నది కార్పొరేటిజం మతం మాదం కలగసి దేశీయ ఆసిజంగా ప్రజల మెదలను జీవన విధానం సాంఘిక చైతన్యాన్ని తులసి వేస్తున్నది ఓటు చోరీ అన్ని రాజ్యాంగ వ్యవస్థలు పాసిజానికి పునాదిగా మారుతున్న వేళ ఎన్నికల వ్యవస్థ మాయాజోధంగా అధికారానికి సాగిలపడే వెన్నుముక లేని ఘనంగా మారిన నేటి పరిస్థితుల్లో విప్లవకారులే కాదు అన్ని శక్తులు ఏకమై ప్రజాస్వామ్య పోరాటానికి పెద్ద ఎత్తున చేయాల్సిన అవసరం ఉన్నది ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టు ఉద్యమాన్ని ఎన్నుముక విరిచిన కేంద్ర ప్రభుత్వం ఇతరులపై ఇరుచుకుపడటానికి కనీస ప్రజాస్వామిక వాంఛలను ప్రశ్నలను అంగీకరించని నిరంకు స పద్ధతులను దిగుతున్నది. భూమి భుక్తి విముక్తి కోసం తను నమ్మిన సిద్ధాంతం కోసం చివర వరకు పోరాడిన పోరాట యోధుడు కామ్రేడ్ రాయల సుభో చంద్రబోస్ ఆయన ఆశ సాధన కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేయాలని ఆయన అన్నారు ఈ నెల 10న హైదరాబాద్ సుందర విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్... కామ్రేడ్ రవన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే రవన్న పదో వర్ధంతి సభను. విప్లవ అభిమానులు ప్రజాస్వామిక వాదులు ఈ సభలో పాల్గొని చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు, గోగుల సోములు, గండికోట బాబు, రాపోలు కృష్ణ, గండికోట లక్ష్మణ్, గోగుల వెంకన్న, గుగులోతు లాల్ సింగ్, ధరావతురాఫ్, సునీత, మారోని, లాలి, మత్తు, ఎత్తర రమేష్, కొంచెం రమేష్, ఆలకుంట శ్రీను, ఆలకుంట వెంకన్న, పెద్ద రాములు, శ్రీరామ్, వంశీ గపాల్గొన్నారు.




నారాయణ, కొమ్మి నేని వెంకటేశ్వర్లు, కన్నేటి రామయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన బిజెపి జిల్లా నాయకులు ధారావత్ మోహన్, సురేష్

**కామేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామానికి చెందిన పెరిక అలివేలు కుటుంబానికి బిజెపి నాయకులు ధారావత్ మోహన్, ధారావత్ సురేష్ లు బుధవారం బియ్యం ను వితరణగా అందజేశారు. అలివేలు మృతి చెందడం తో వారి కుటుంబానికి బియ్యం అందజే శారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కామేపల్లి మండల కమిటీ సహకారంతో అందజేశారు. ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. జిల్లా నాయకులు దారావత్ సోదరులు మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రెడ్యా, బీజేపి రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్, సీని యర్ నాయకులు సుర



# ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలు అందించాలి: ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్, మార్చి 4 ప్రభాతవార్త:**

నూతన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలు అందించాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. స్థానిక రైతువేదికలో ప్రజాప్రతినిధులకు నిర్వహిస్తున్న మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వ్యవస్థ గ్రామ అభివృద్ధికి పునాది రాయి వంటిదని మౌళిక వసతులు ప్రాథమిక అంశా ల్లో వార్డు సభ్యుల పాత్ర కీలకమని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి ధర్మమని ప్రజా అవసరాలకు అనుగుణంగా పనిచేస్తేనే గ్రామాలు సమగ్ర అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలంటే గ్రామాల్లో పటిష్టమైన నాయకత్వం అవసరమన్నారు. గ్రామాల్లో ఎదురయ్యే సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు, ఎంపిడిఓ అప్పారావు, ఎంపీఓ రామకోటారెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ సమయంలో దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేయాలి

**- పిఆర్‌పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు**

**బోనకల్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వైవీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ( పెన్షనర్స్ కు) ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేసి, వారికున్న సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొంది 23 నెలలు గడుస్తున్నప్పటికీ , గ్రాట్యువిటీ, కమ్యుటేషన్ జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని వై వి తెలియజేశారు.పిఆర్సి ను వెంటనే ప్రకటించి, బకాయిలో ఉన్న డి.ఎ లను విడుదల చేయాలని కోరారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపి పెన్షనర్స్ పడుతున్న ఆర్థిక బాధల నుంచి వెంటనే విముక్తి చెందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు విలేకరుల సమావేశంలో జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు వైవి, దీ. శివ నారాయణ



రెడ్డి పాల్గొన్నారు.




# అక్రమ ఇసుక రవాణా అరికట్టాలంటూ కలెక్టర్‌కు పెద్దమండవ గ్రామస్తుల వినతి

**ముదిగొండ ప్రభాతవార్త:**

ముదిగొండ మండలంలోని పెద్దమండవ గ్రామంలో గత కొద్ది రోజులుగా అక్రమ ఇసుక రవాణా దారులు పెట్రేగిపోతున్న నేపథ్యంలో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై పెద్దమండవ గ్రామానికి చెందిన కోడె బాబు, కందిమల్ల తిరుపతి, తోటకూరి హనుమంతరావు, ఎడ్లపల్లి నరసింహారావు మరో 20 మంది కలిసి జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.అక్రమంగా కూపన్ లేకుండా ఇసుక రవాణా జరుగుతోందని, దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం నష్టం కలుగుతోందని అలాగే గ్రామ పరిసర ప్రాంతాలకు నష్టం వాటిల్లుతోందని వారు వివరించారు. మండల స్థాయి అధికారుల ద్వారా కట్టుదిట్టమైన పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేసి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని వినతిపత్రంలో కోరారు.విషయాన్ని పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. కూపన్ లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం



చేసినట్లు చెప్పారు.అలాగే ముదిగొండ పోలీస్ స్టేషన్ సీఐ మురళి మరియు తహసీల్దార్ సునీత ఎలిజిబెత్‌లకు కూడా గ్రామస్తులు ప్రత్యేకంగా వినతిపత్రాలు అందజేశారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# మార్క్ ఫెడ్ ద్వారా వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి..

**- అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలి..**

**- సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి**

బోనకల్, ప్రభాతవార్త :



మార్క్ ఫెడ్ ద్వారా వెంటనే మధిర నియోజకవర్గ వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అకాల వర్షాల వలన దెబ్బతన్న మొక్కజొన్న రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం బంధం శ్రీనివాసరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. మధిర నియోజకవర్గ వ్యాప్తంగా మొక్కజొన్న పంట చేతికి వచ్చిందన్నారు. పది రోజుల క్రితం వరకు రూ. 2600 వరకు కొనుగోలు చేశారని తెలిపారు. ప్రైవేటు వ్యాపారులు రంగంలోకి దిగి ప్రస్తుతం రూ. 1500 నుంచి రూ. 1600 లకే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. దీని వలన కూడా రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా మద్దతు ధర రూ. 2400 మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అసలే అకాల వర్షాలు వలన చాలామంది రైతులు తీవ్రంగా నష్టపోయరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారులు ఇష్టానుసారంగా కొనుగోలు చేస్తున్నారని, ప్రభుత్వమే మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయటం వలన ఎంతో కొంత రైతులకు లాభం చేకూరుతుందన్నారు. మధిర నియోజకవర్గ వ్యాప్తంగా అనేక గ్రామాలలో మొక్కజొన్న పంట చేతికి వచ్చిందన్నారు. ఎకరానికి ఒక్కొక్క రైతు రూ. 30 వేల వరకు, కౌలు రైతులు ఎకరానికి కౌలు, పెట్టుబడి కలిపి రూ. 50 వేల వరకు పెట్టుబడి పెట్టినట్టు తెలిపారు. అకాల వర్షాల వలన నేలమట్టమైన మొక్కజొన్న రైతులకు ఈ ఏడాది తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఈ ఏడాది వానాకాలంలో సాగుచేసిన పత్తి పంట అకాల వర్షాలు వల్లే పూర్తిగా దెబ్బతిని రైతులు దారుణంగా నష్టపోయారు అన్నారు. పత్తి పంట వలన నష్టపోయిన అన్నదాతలు మొక్కజొన్న పంట సాగు చేశారని అది కూడా అకాల వర్షాలు దెబ్బతిన్నది అన్నారు.ఈ ఏడాది అకాల వర్షాలు రైతులకు కన్నీటి కడగండ్లు మిగిల్చాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యము వలన నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాల్సిన బాధ్యత లేదా అని ఆయన ప్రశ్నించారు. ఒకవైపు తమది రైతు ప్రభుత్వం అని పదేపదే చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అకాల వర్షాల వలన దెబ్బతిన్న రైతులను ఎందుకు ఆదుకోవడం లేదో ప్రభుత్వం రైతులకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మార్క్ఫెడ్ ద్వారా వెంటనే మధిర నియోజకవర్గ వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు లక్ష ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేశారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కమిటీ సభ్యులు గుగులోత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్‌పై మరమ్మతులు చేపట్టిన మున్సిపల్ యంత్రాంగం

**- పర్యవేక్షణ చేసిన చైర్ పర్సన్ కమిషనర్**

**మధిర మార్చి 4 ప్రభాతవార్త:**

పట్టణంలోని పెద్ద చెరువు ట్యాంక్ బండ్ పై నెలకొన్న సమస్యలను పరిష్కరించే చర్యలను బుధవారం కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ నేతృత్వంలో చేపట్టారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన పిల్లల ఆట పరికరాలు పాదాచారుల వాకింగ్ ట్రాక్ రహదారి పై పగుళ్లు తదితర అంశాలపై ఎట్టకేలకు చర్యలు చేపట్టారు. మున్సిపల్ యంత్రాంగం చే చేపట్టిన పనులను మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత పదో వార్డ్ కౌన్సిలర్ బోడేపూడి రేవతి ట్యాంక్ బండ్ పై చేపడుతున్న మరమ్మత్తు పనులను పర్యవేక్షి ంచి పలు సూచనలు చేశారు. సందర్భంగా చైర్ పర్సన్ సుజాత కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ట్యాంక్ బండ్ పై పట్టణ వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణ కల్పించేందుకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు ఓపెన్ జిమ్ చిన్నపిల్లల కోసం ఏర్పాటుచేసిన ఊయలలు ఇతర ఆట వస్తువులు పూర్తిస్థాయిలో వినియోగంలో ఉన్నాయని తెలిపారు. వాకింగ్ ట్రాక్ తో పాటు రహదారిపై ఏర్పడిన పగుళ్లను మరమ్మతులు చేయించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే సుమారు 10.5 కోట్ల అంచనా తో ట్యాంక్ బండ్ అభివృద్ధితోపాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా ఇప్పటికే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ నిర్వహించడం జరిగిందని ఈ ప్రాంతంలో త్వరలోనే పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో పారిశుధ్య పనులు విధి



దీపాలు మరమ్మతులు కొత్త లైట్ల ఏర్పాటు వేసవి లో తాగునీటి ఎద్దడి నెలకొనకుండా అన్ని చర్యలను చేపడుతున్నామని వారు తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు పరిష్కరించేందుకు అన్నివేళలా అందుబాటులో ఉంటున్నామని స్థానిక కౌన్సిలర్లు వార్డులకు చెందిన నాయకులతో సమన్వయం చేసుకుంటూ పట్టణాన్ని మరింత సుందరంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే దిశగా కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వార్డు కౌన్సిలర్ బోడెపూడి రేవతి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సామినేని రామనాథం, బుల్లెద్దు రాజేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ కిట్‌ను అందజేసిన సర్పంచ్ ఏనిక ఉషారాణి

**అశ్వాపురం,ప్రభాతవార్త,మార్చి 04:**



చింతిర్యాల గ్రామ పంచాయతీ లో మంగళచలక గ్రామ యువతను క్రీడల్లో ప్రోత్సహిస్తూ వారికి వాలీబాల్ కిట్ ను చింతిర్యాల సర్పంచ్ ఏనిక ఉషారాణి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత సత్ప్రవర్తనతో మంచి మార్గము లో వెళ్లాలని, క్రీడలు శారీరక దృఢత్వం పెంపొందించటానికి,ఆరోగ్యంగా ఉండటానికి,మానసిక ఉల్లాసం పెంపొందించడానికి, దోహద పడతాయన్నారు.అలాగే యువత క్రీడారంగంలోనే కాకుండా చదువులో వ్యవసాయంలో కూడా రాణించి రేపటి తరానికి బంగారు బాటలు వేయాలని వారు కోరారు. నేటి యువత రేపటి సమాజానికి బంగారు భవిష్యత్తు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఏనిక రవి, పంచాయతీవార్డు మెంబర్ కాక రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుంజ నాగేశ్వరావు కాంగ్రెస్ నాయకులు కుప్పి.శ్రీను, కణితి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోట్ల జగ్గయ్యను పరామర్శించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

**కామేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పోట్ల జగ్గయ్యను తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి బుధవారం పరామర్శించారు.ఇటీవల ప్రమాదంలో గాయపడిన జగ్గ య్యా ను వారి నివాస గృహంలో పరామ ర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన ఆరోగ్యంవంతం గా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షు లు గింజల నరసింహారెడ్డి,కామేపల్లి మాజీ సొసైటీ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు,లింగాల,పింజరమడుగు మాజీ ఎంపీ టీసీలు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి,నల్ల మోతు లక్ష్మయ్యా,తాళ్లగూడెం మాజీ పాల కవర్గ సభ్యులు నల్లమోతు వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాతి భవాని సన్నిధిలో హోలీ వేడుకలు...

లక్ష్మీదేవిపల్లి, మార్చి 4 ప్రభాతవార్త:





సాతి భవాని అమ్మవారి సన్నిధిలో బుధవారం హోలీ వేడుకలను జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగులు పూలుముకొని ఒకరినొకరు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారత్, సంజయ్ బాబు, లాలు, హరీష్, సుమన్, రాందాస్, హుసేన్, అశోక్, లచ్చిరాం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# వార్త క్రికెట్ టోర్నమెంట్ సక్సెస్...

- ఐదు రోజులపాటు విజయవంతంగా క్రీడా పోటీలు
- చివరి రోజు రసవత్తరంగా ఫైనల్ మ్యాచ్
- గెలుపు బావుటా ఎగురవేసిన పోలీస్ జట్టు
- వరుసగా నాల్గవ సారి కూడా ఖాకీల జట్టు విజయం...
- విజేతలకు బహుమతులు అందజేసిన డిఎస్పీ, వార్తా ఆర్ఎం

కొత్తగూడెం మార్చి 4 ప్రభాతవార్త :

వార్తా దినపత్రిక ఆధ్వర్యంలో పత్రిక 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గత నెల 28వ తేదీ నుండి స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్లో వార్తాపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న వార్త మెగా విఐపి క్రికెట్ టోర్నమెంట్ బుధవారంతో ముగిశాయి. చివరి రోజు పోలీస్ వర్సెస్ పవర్ జెన్ జట్ల మధ్య రసవత్తరంగా ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ పోటీలను కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, వార్త ఆర్ఎం జేవి రత్నం లు టాస్ వేసి పోటీలు ప్రారంభించారు. చివరి రోజు పోటీలను తిలకించేందుకు గ్రౌండ్కు వచ్చిన క్రీడాభిమానులు క్రీడాకారులు బ్యాటింగ్ బౌలింగ్ స్టైల్ ను చూసి కేరింతలు కొట్టారు. గత ఐదు రోజులుగా ఎలాంటి ఆటంకం జరగకుండా విజయవంతంగా క్రికెట్ టోర్నమెంట్ను పూర్తి చేశారు. వార్తాపత్రిక రీజినల్ మేనేజర్ జాగు వెంకటరత్నం దిశా నిర్దేశంతో ఈ పోటీలో విజయవంతంగా ముగిశాయి. ఎక్కడ ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా క్రీడా పోటీల్లో పాల్గొని ప్రభుత్వ శాఖల తో పాటు మీడియా జట్లకు అవసరమైన మోలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. దాతల సాయంతో మధ్యాహ్న భోజనాన్ని కూడా ఏర్పాటు చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. చివరి రోజు జరిగిన పోటీల్లో ఎస్బి సిఐ శ్రీనివాస్, సీఐ నరేష్, చర్ల సీఐ వర్మ,సత్యం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పొన్నెకంటి సంజీవరావు, జర్నలిస్ట్ యూనియన్ నాయకులూ కల్లోజి శ్రీనివాస్, ఇమంది ఉదయ్ కుమార్, వార్తా ఖమ్మం బ్యూరో శ్రీనివాస్, ఈనాడు సతీష్, ప్రభ లక్ష్మణ్, వీరు నాయక్, సాక్షి గోవింద్, వెలుగు రాజేందర్, బికేసిపి నుంచి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్ఎం



మాట్లాడుతున్న డిఎస్పి..



మాట్లాడుతున్న ఎస్బి సిఐ



మొదటి బహుమతి అందుకుంటున్న పోలీస్ టీమ్



రన్నర్ కప్పు తీసుకుంటున్న పవర్ జెన్ టిమ్..

### - రసవత్తరంగా ఫైనల్ మ్యాచ్...

చివరి రోజు బుధవారం మధ్యాహ్నం జరిగిన ఫైనల్ మ్యాచ్ రసవత్తరంగా కొనసాగింది. ఫైనల్ కు చేరుకున్న పవర్ జెన్ వర్సెస్ పోలీస్ జట్లకు గట్టి పోటీ నెలకొంది. నిర్ణీత 16 ఓవర్లలో 10 వికెట్లు నష్టానికి పవర్ జెన్ జట్టు 104 పరుగులు సాధించింది. తర్వాత బ్యాటింగ్ చేపట్టిన పోలీస్ చెట్టు 12 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 105 పరుగులు చేసి విజయ డంకా మోగించింది. విఐపి మెగా క్రికెట్ టోర్నమెంట్ 2026 పోటీల్లో పోలీస్ జట్టు విజేతగా నిలువగా పవర్జన్ జట్టు రన్నర్ గా నిలిచింది. వార్త క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీల్లో వరుసగా పోలీస్ జట్టు నాల్గవ సారి కూడా విజేతగా కప్ సొంతం చేసుకుంది.

### - వరుసగా నాల్గవ సారి కూడా ఖాకీల జట్టు విజయం...

శాంతి భద్రతల పరిరక్షణలోనే కాదు క్రీడా పోటీల్లో కూడా తమకు సాటి ఎవరు లేరని ఖాకి లు నిరూపించారు. వార్తాపత్రిక ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో విజేతగా పోలీస్ జట్టు నిలిచింది. వరుసగా గత నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న ఈ టోర్నమెంట్లో నాలుగో సారి కూడా పోలీసులు జట్టు విజయం సాధించడంతో ప్రతి ఒక్కరు అభినందనలు వెలువ కురిపిస్తున్నారు. పోలీస్ జట్టు బరిలోకి దిగింది అంటే ప్రత్యర్థి జట్టు ఓటమి చవిచూడక తప్పదంటూ ప్రతి ఒక్కరు చెప్పకనే చెప్తున్నారు. పోలీసులు మంచి ప్రతిభను కనబరిచి జట్టును విజయం వైపు నడిపించారు. టార్గెట్ ను ఎలాగైనా చేరుకోవాలని లక్ష ్యంతో ప్రతి ఒక బాల్ను మిస్ చేయకుండా పోలీస్ జట్టులోని ప్రతి క్రీడాకారుడు తనదైన స్టైల్ లో బౌండరీలు దాటిస్తూ ఎవరు ఊహించని రీతిగా నిర్ణీత 16 ఓవర్లలో 12 ఓవర్లకి లక్ష్యాన్ని చేదించారు. నాలుగో సారి కూడా విజయం సాధించిన పోలీసుల జట్టును ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు.

### - సమిష్టి కృషితోనే విజయవంతం...



ఇది కేవలం ఒకరి వల్ల అయ్యే పని కాదని అందరూ సమిష్టి కృషి చేయడం వలనే విజయవంతంగా క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించుకున్నామని వార్తాపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ అన్నారు. క్రీడా పోటీలు ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యంగా పోటీలు నిర్వహించుకునేందుకు ప్రకాశం స్టేడియంలో అనుమతులు ఇచ్చి సింగరేణి సంస్థ తరఫున ప్రోత్సాహం అందించారని యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తాగునీటిని, షామియానా ఏర్పాటు, మధ్యాహ్న భోజనాన్ని అందించిన దాతలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కోనేరు పూర్ణచందర్ రావు, పొన్నెకంటి సంజీవ రావు, తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (టీఆర్ఈఎస్ఏ) అధ్యక్షుడు భార్గవ రెడ్డి, ట్రెజరర్ రంగ ప్రసాద్, టిఎన్జిఓఎస్ కార్యదర్శి చైతన్య భార్గవ్ లు తమ దాతృత్వంతో భోజన వసతి కల్పించారు. ఖమ్మం విద్యుత్ శాఖ ఏడిఏ బాబు నాయక్ పోటీలకు కావాల్సిన బాల్స్ ను అందించారు. తెలుగు వెలుగు ఛానల్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రత్యక్ష ప్రసారం చేసారు. పోటీలకు బహుమతులు స్పాన్సర్స్ చేసిన కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరి, అనుబోస్ కాలేజీ చైర్మన్ భరత్ కృష్ణ, ఎస్కేటి డెవలప్మెంట్ సంస్థలతో పాటు, ఐదు రోజులపాటు క్రీడా పోటీల్లో వెన్నుదన్నుగా నిలిచిన మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



పోలీస్ టీమ్‌ను అభినందించిన ఎస్‌బీ సిఐ



మెమోరాండం అందుకుంటున్న వార్త ఆర్ఎం



జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్‌ను అభినందస్తున్న డిఎస్పీ, ఆర్ఎం



డీఎస్పీకి మెమోరాండం అందిస్తున్న వార్త ఆర్ఎం



డీఎస్పీ చేతుల మీదుగా మెమోరాండం అందుకుంటున్న జతిన్ గోల్డ్ సాయికృష్ణ



వార్త కుటుంబ సభ్యులతో ఆర్ఎం వెంకటరత్నం

# సీఎంఆర్ రైస్ డెలివరీలో ఇబ్బందులు లేకుండా చర్యలు

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**- సీఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం మార్చి 04, ప్రభాతవార్త :**
సీఎంఆర్ రైస్ డెలివరీలో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం సీఎంఆర్ రైస్ డెలివరీ పై గోడౌన్ మేనేజర్ లు, ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఇంచార్జి లతో సమావేశం నిర్వహించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. రైస్ మిల్లర్లు ఎస్.డబ్ల్యూ.సి. లకు సరఫరా చేసే ఏసికే సకాలంలో దింపేందుకు అవసరమైన మేర హామాలీ లను ఏర్పాటు చేయాలని అన్నారు. సిఎంఆర్ రైస్ డెలివరీ ఆలస్యం కాకుండా రైస్ మిల్లర్లకు పూర్తిస్థాయిలో



సహకరించాలని అన్నారు. గోడౌన్లకు వచ్చిన స్టాక్ ప్రకారం రైస్ మిల్లర్లకు సరిగ్గా రసీదులను పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్ సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, గోడౌన్ మేనేజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల బాధితులకు పక్కా భవనాలను నిర్మించి ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్‌కు బీసీ ఎస్సి ఎస్టి జేఏసీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహరాజ్ వినతి**

**ఖమ్మం మార్చి 4, ప్రభాతవార్త :**
ఎస్సి ఎస్టి బీసీ,జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వెలుగుమట్ల భూదాన భూమి బాధితుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు . ఇండ్లు కోల్పోయిన బాధితులకు అక్కడే పక్కా భవనాలను నిర్మించి ఇవ్వాలని, భూదాన్ ట్రస్ట్ వారి 62 ఎకరాల భూమి ఉండగా కేవలం 31 ఎకరాలను మాత్రమే నిర్ధారించటం పై వివరణ జపించాలని బాధితులకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా ఇండ్లను కూల్చడం ఆ ప్రజాస్వామికమని, దీనిపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పోడకంటి రాంబాబు , జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వరావు , కో కన్వీనర్ కొర్లపాటి రాఘవులు , కటకం వెంకటలక్ష్మి , జిల్లా కమిటీ మెంబర్ అనిక నాగేశ్వరరావు యాదవ్ , నర్ల శేషయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు .

# డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు కీలకం : ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త:** డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ రెండో విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా..ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నగరంలోని ఎంటీఆర్ సర్కిల్ హైవే లో వెళ్తున్న భారీ వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా 110 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు




పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

# అంగరంగ వైభవంగా అంకమ్మ జాతర

**- బోనాలతో భక్తుల కొలహలం**

**ఖమ్మం అర్బన్,మార్చి 4(ప్రభాతవార్త):**



ఖమ్మం కార్పొరేషన్ 4వ డివిజన్ కైకొండాయిగూడెం రోడ్ పక్కన వెలసిన శ్రీ త్రిశక్తి స్వరూపలైన అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్ది రావమ్మ ల మహా జాతర అత్యంత కన్నుల పండుగలా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. ఈనెల 3 నుండి మార్చ్ 8 వరకు అమ్మవారి కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం అమ్మవారికి భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలను



సమర్పించుకున్నారు. చంద్రగ్రహణం కారణంగా అర్చకులు మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకాలు,పూర్ణ హావచన, ఆలయ శుద్ధి కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. మతాలకు అతీతంగా ముస్లిం మహిళలకు కూడా అమ్మవారి ఉత్సవసేవలో పాల్గొన్నారు. అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం అంత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శక్తి వంతామైన తల్లుల జాతర ఈ నెల 8 వరకు కొనసాగుతుందని చివరి రోజు అమ్మవారికి రుద్ర చండి హోమం, అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించే కార్యక్రమం లో పాల్గొనాలని కోరారు.




# టిజిఐఐసి జోనల్ మేనేజర్‌గా స్వామి

**ఖమ్మం మార్చి 4, ప్రభాతవార్త:**



బుధవారం టిజిఐఐసి జోనల్ మేనేజర్ గా బుధవారం స్వామి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించిన స్వామి.

# కోనేటి లక్ష్మయ్యకు ఘన నివాళులర్పించిన...

**- ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు...**

**ఖమ్మం అర్బన్, మార్చి 4(ప్రభాతవార్త):**



ఖమ్మం జిల్లా ఖమ్మం పట్టణ పరిధిలోని బోనకల్ రోడ్డు శ్రీరామ్ హిల్స్ నందు కోనేటి లక్ష్మయ్య దశదినకర్మలో పాల్గొని ఘన నివాళులర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి లక్ష్మయ్య కుమారుడు కోనేటి నారాయణను పరామర్శించి మనోధైర్యంతో ముందుండాలని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, శెట్టి రంగారావు, ఆకుతోట రాజశేఖర్, అనంతుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# 6న జాబ్ మేళా


**- జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**ఖమ్మం విద్యా విభాగం, మార్చి 4 ప్రభాతవార్త :**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం మెడ్ ప్లస్ లో ఉద్యోగాలు కల్పించుటకు మార్చి 6న (శుక్రవారం) ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మెడ్ ప్లస్ హైదరాబాద్ లో ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు ఫార్మసీ (పిసిఐ) అర్హత గలవారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 19 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని, అలాగే సిఎస్ఏ., జూనియర్ అసిస్టెంట్, ఆడిట్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఎస్సెస్సీ, ఇంటర్, ఏదేని డిగ్రీ అర్హత గలవారు అర్హులని, ఎంపికైన వారికి 12 వేల 756 నుండి 14 వేల 500 వరకు వేతనం ఉంటుందని తెలిపారు. మొత్తం 322 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు హైదరాబాద్ లో ఉంటాయని, ఉచిత వసతి కల్పించనున్నట్లు, ఆసక్తి అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

# అత్యంత వైభవంగా శ్రీ వేణుగోపాలుని కళ్యాణం

**- తరలివచ్చిన భక్తులు, ప్రత్యేక పూజలు**

**మణుగూరు ప్రభాతవార్త మార్చి04:**






మణుగూరు మండలంలోని రామానుజవరం గ్రామంలో పవిత్ర గోదావరి నది ఒడ్డున గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో, మణుగూరు గ్రామంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి మణుగూరు, పినపాక,అశ్వాపురం, కరక గూడెం మండలాల నుండి భారీ సంఖ్యలో భక్తజనం తరలివచ్చారు. అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు మండలంతోపాటు పట్టణంలోస్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, ఆయా ఆలయాల కమిటీల నిర్వాహకులు, పలు పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్పల అన్నదానం..

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి04:**



మణుగూరు మండలంలోని అయ్యప్ప స్వామి పీఠాలగురు స్వాములు, కమలాపురం అయ్యప్ప భక్తబృందం ఆధ్వర్యంలో శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రమైన ఉత్తరా నక్షత్రం జన్మదినం సందర్భంగా కమలాపురం గ్రామంలోని రామాలయంలో బుధవారం అన్నదానం నిర్వహించారు. తొలుత శ్రీ అయ్యప్ప స్వామికి విశేషమైన ఉత్తరా నక్షత్ర పూజలు నిర్వహించారు. మణుగూరు మండలంలోని అయ్యప్ప స్వామి పీఠాల గురు స్వాములు సంకల్ప బలం సహకారంతో ప్రతి నెలలో వచ్చే అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రం రోజున వివిధ పీఠములలో మహా అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుందని అయ్యప్ప పీఠాల గురుస్వాములు తెలిపారు.

# విద్యుత్ సరఫరా అందించడంలో లైన్ మెన్ లది కీలక పాత్ర

**- విద్యుత్ శాఖ ఏఈ మణిదీప్**

**అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 04;**



అశ్వాపురం మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం వద్ద బుధవారం లైన్మెన్ దివాస్ సందర్భంగా విద్యుత్ శాఖలో సేవలందిస్తున్న లైన్మెన్లకు ఏఈ మణిదీప్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఈ మణిదీప్ మాట్లాడుతూ లైన్మెన్ల సేవలను కొనియాడారు. ఎండలు, వానలు, తుఫానులు అనే తేడా లేకుండా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో లైన్మెన్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.విద్యుత్ అంతరాయాల సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసే లైన్మెన్ల సేవలు అమూల్యమని అన్నారు. వారి కష్టాన్ని గుర్తించి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా లైన్మెన్లు మాట్లాడుతూ, ప్రజల సహకారంతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ శ్రీనివాస్ లైన్మెన్లు సాదిక్ మియా, రహీముద్దీన్, శ్రీనివాస్, చేకూరి శ్రీనివాస్, గుర్రం కృష్ణ, యోగి, కుమార్, సుబ్బారావు, శేఖర్, రాజు విద్యుత్ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

# "మాదిగ" అనే పదాన్ని అవమానంగా ఉచ్చరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

**- ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ**

**అశ్వాపురం, ప్రభాతవార్త,మార్చి 04;**





అశ్వాపురం మండలం ఆనందపురం గ్రామంలో వెలుగులోకి వచ్చిన ఆడియో ఘటనపై ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లీ కృష్ణ,మండల మాదిగ నాయకులు గద్దల రామకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనందపురం గ్రామంలోని నివాసులైన బండారు పుల్లయ్య మరియు రావులపెంట శ్రీను ఇద్దరు వ్యక్తులు మధ్య ఫోన్లో ముదిరిన వివాదం వ్యక్తిగత దూషణలు నిమిత్తం బండారు పుల్లయ్యను అనే వ్యక్తిని రావులపెంట శ్రీను అనే వ్యక్తి "మాదిగ" అనే పదాన్ని అవమానార్థంగా వాడటం కేవలం వ్యక్తిగత దూషణ కాదని,అది మొత్తం మాదిగ సమాజాన్ని అవమానించడమేనని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ మాట్లాడుతూమాదిగలు అంటే చిన్నచూపా అని దళితుల గౌరవాన్ని తుంచేలా "మాదిగ" అనే పదాన్ని దూషణగా వాడితే ఇక మోనం ఉండదని ఇది చట్టరీత్యా శిక్షార్హమైన నేరం అని ఎవరైనా,ఎలాంటి స్థాయిలో ఉన్నా రాజకీయ నాయకుడైనా,అగ్రకులాలకు చెందిన వారైనా కులం పేరుతో దూషిస్తే జైలుశిక్ష తప్పదు అని ఘాటుగా హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు గద్దల రామకృష్ణ మాట్లాడుతూ,రాష్ట్రం నుంచి జిల్లాలకు, జిల్లాల నుంచి మండలాలకు, మండలాల నుంచి గ్రామాలకు కులవివక్ష వ్యాపిస్తోందని "మాదిగ" అనే పదాన్ని అవమానంగా పలకడం అంటే దళితుల ఆత్మగౌరవంపై దాడి చేసినట్లేనని, ఇకపై ఎవరైనా ఆ పదాన్ని తక్కువ చేసి మాట్లాడటానికి కూడా భయపడేలా చట్టం పనిచేయాలి అని అన్నారు.ఈ సందర్భంగా అశ్వాపురం పోలీస్ స్టేషన్లో ఈ ఘటనపై ఫిర్యాదు చేశారు. మాదిగ అని పదాన్ని ఉచ్చరిస్తూ మాట్లాడుతూ దూషించిన ఆడియో సోషల్ మీడియాలో ప్రచారమైందని ఈ క్రమంలో దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై సత్వరమే న్యాయ విచారణ చేయాలని వారు కోరారు.




# పాలకుడే... కార్మికుడై...

**- చెత్త సేకరించిన సర్పంచ్ ముర్రం సమ్మయ్య**

**అశ్వాపురం,ప్రభాతవార్త మార్చి 04:**



అశ్వాపురం మండలం ఆనందాపురం గ్రామ పంచాయతీ కార్మికులకు గత కొన్ని నెలలుగా జీతాలు జమ కాక, కార్మికులు విధులు నిర్వహించడానికి రాకపోవడంతో ఇంటింటికి తిరుగుతూ చెత్తను సర్పంచ్ ముర్రం సమ్మయ్య స్వయంగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీ పర్పస్ ఉద్యోగులు కొన్ని నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు జీతభత్యాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే చొరవతో ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు

**- హర్షం వ్యక్తం చేసిన ఆయకట్టు రైతులు**

**పినపాక,ప్రభాతవార్త,ఫిబ్రవరి 04:**

మండల పరిధిలోని టీ కొత్తగూడెం గ్రామంలో ఏళ్లుగా మూలన పడి రైతులకు నిరుపయోగంగా మారిన ఎత్తిపోతల పథకానికి ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరణకు అడుగులు పడ్డాయి. ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి, నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చొరవతో వ్యవసాయం,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండరెడ్డి సహకారంతో ఒక కోటి 30 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి.లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తులకు ఒక కోటి 30 లక్షల రూపాయల నిధులు మంజూరుకి కృషిచేసిన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి కి, ఎమ్మెల్యేపాయం వెంకటేశ్వర్లు కి,రైతు సంక్షేమ శాఖ చైర్మన్ కోదండ రెడ్డి కి లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని ఆయకట్టు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకొంత నిధులు అధికంగా వెచ్చిస్తే టీ కొత్తగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం సంపూర్ణంగా వినియోగంలోకి వచ్చి రైతులకు మరింత మేలు జరుగుతుందని ఆయకట్టు పరిధిలోని రైతులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని కోరారు.స్థానిక ఎమ్మెల్యే చొరవతో టీ కొత్తగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చి రైతుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని రైతాంగం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో సర్పంచ్ కనీతి సుమలత,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రేట్నాల నరేష్ రెడ్డి,పాడి హేమంత్ రెడ్డి,శెట్టిపల్లి ప్రసాద్,తిరపాతిరావు, పాడి నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తొమ్మిదో మైలు తండాలో పోలీసులతో యువకుల స్వల్ప ఘర్షణ

**– ఓ అధికార పార్టీ నాయకుడి నిర్వాకం పోలీసులకు తలనొప్పి తెచ్చిన వైనం**

**టేకులపల్లి మార్చి 4 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం 9వ మైలు తండా గ్రామంలో హోలీ పండుగ సందర్భంగా రాత్రి సుమారు 10 గంటల ప్రాంతంలో 9వ మైలు తండా గ్రామానికి చెందిన వ్యక్తులు గొడవల నేపథ్యంలో పోలీసులు ఫోన్ చేయగా బ్లూ కోర్ట్ నిర్వహిస్తున్న పోలీసులు ఆ సమయంలో సింగ్య తండా గ్రామంలో విధులు నిర్వహిస్తూ టేకులపల్లి ఎస్సై సమాచారం అందించగా టేకులపల్లి ఎస్సై అందుబాటులో లేకపోవడంతో సిఐ గారిని సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకుని టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ పలువురు వ్యక్తులను చెదరగొట్టే సమయంలో ఓ అధికారి పార్టీ నాయకుడి ప్రమేయంతో పలువురు యువకులను కొట్టడంతో వారు తిరగబడి పోలీసు వారి మధ్య ఘటన చోటు చేసుకుంది ఇదంతా ఓ అధికారి పార్టీ వ్యక్తి మూలాన పోలీసులు వారిని తలనొప్పులు ఎదురుకోవడం గమహర్హం.

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ప్రారంభమైన పగిడిద్దరాజు జాతర

**- ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరణ**

**గుండాల, మార్చి 4 ప్రభాతవార్త :**

దక్షి ణ భారతదేశంలో అతి పెద్ద ఆదివాసి జాతరైన మేడారం సమ్మక్క భర్త పగిడిద్దరాజు జాతర మండల పరిధిలోని యాపలగడ్డ గ్రామంలో బుధవారం ప్రారంభమైంది. విద్యుత్ దీపాలతో ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. 3 రోజుల పాటు నిర్వహించే ఈ జాతరకు మండలంలోని గ్రామాలకు చెందిన వారే కాకుండా పలు జిల్లాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకుంటారు. పగిడిద్దరాజు అర్రెమ్ వంశీయుడు కావడంతో మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అర్రెమ్ లచ్చుపటేల్ ఆధ్వర్యంలో ఈసారి జాతర ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం పగిడిద్దరాజును



గుట్ట నుండి తీసుకువచ్చి సమ్మక్క పగిడిద్దరాజు ఎదురిల్లు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నేడు నిండు జాతర జరగనుండగా వనం నుండి జనంలోకి ఆదివాసి సాంప్రదాయాలతో పగిడిద్దరాజును తీసుకువచ్చి గద్దెలపై ఘనంగా ప్రతిష్టిస్తారు. శుక్రవారం భక్తులు మొక్కులు చెల్లించుకుని వనదేవతల ఆశీర్వచనాలు పొందుతారు. ఈ జాతర సందర్భంగా వాలీబాల్ పోటీలను జాతర నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు.

## ఇల్లందులో హోలీ వేడుకలు

**ఇల్లందు, మార్చి 4, ప్రభాతవార్త:**



హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని బాలాజీ రామ్ మందిర్ రాజస్థానీ అధ్యక్షుడు సునీల్ తోత్ల, కార్యదర్శి నారాయణ దాస్ లాహోటి ఆధ్వర్యంలో బుధవారం వేడుకలు ఘనంగా జరిపారు. ఉదయం నుంచి రంగులు జల్లుకొని ఆనందంగా గడిపి, స్థానిక బాలాజీ రామ్ మందిర్ నుంచి వెంకటేశ్వర స్వామి, పద్మావతి దేవి, శ్రీరాముడు, సీతదేవి, లక్ష ్మణుడు విగ్రహాలతో ఆమ్ బజార్, నెహ్రూ చౌక్, గాంధీ చౌక్ మీదుగా ఊరేగింపు నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా డిజె పాటలకు ప్రతి ఒక్కరూ డాన్సులు వేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ సంతోషంగా హోలీ పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బాలాజీ రామ్ మందిర్ రాజస్థానీ సభ్యులు పాల్గొన్నారు.



# కామేపల్లిలో అంబరాన్నింటిన హోళీ సంబరాలు

**- నృత్యప్రదర్శనలతో హోరెత్తించిన గిరిజన మహిళలు**

**- కేరింతలు కొట్టిన యువకులు**

**కామేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త:**



రంగుల పండుగ హోళీని కామేపల్లి మండల వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. పండుగను పురస్కరించుకుని చిన్నపిల్లలు మొదలుకుని వృద్ధుల వరకు ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గిరిజన మహిళలు డప్పువాయిద్యాలు, నృత్యప్రదర్శనలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. యువకులు హోళీ సందర్భంగా కేరింతలు కొట్టారు. గత ఏడాదికంటే ఈ ఏడాది వేడుకల ప్రాధాన్యత కొంత పెరిగింది. రంగుల పండుగ హోళీతో మండల కేంద్రమైన కామేపల్లి



హోరెత్తిపోయింది. కోలాహలం, ఆనందోత్సాహం సంతరించుకుంది. జోగ్గూడెం, గరిడేపల్లి, పెద్దలచ్చతండా తదితర గ్రామాల్లో గిరిజనులు, యువజనులు సాంప్రదాయ బద్ధంగా కాముని దాహన కార్యక్రమం నిర్వహించారు.



## ఘనంగా విద్యుత్ లైన్ మెన్ దివస్ ప్రోగ్రాం..

**భూపాలపల్లి రూరల్, మార్చి 04, ప్రభాతవార్త:**

భూపాలపల్లి రూరల్ సెక్షన్ లో పనిచేస్తున్న విద్యుత్ లైన్ మెన్ లకు ప్రశంసా పత్రం, శాలువాలతో సత్కరించిన జిల్లా ఎస్ ఈ మల్సూర్ నాయక్ , డి ఈ టి జగదీష్ బాబు, డి నాగరాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా గ్రామాలలో నిరంతరం విద్యుత్కు అంతరాయం కలగకుండా , సేవలను ప్రతి ఒక్కరికి అందిస్తున్న లైన్మెన్లను , సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు.. ఈ కార్యక్రమంలో రూరల్ ఏ ఈ సురేష్, గుగులోతు నగేష్, ఎఫ్ఎం బలరాం, లైన్మెన్లు శ్రీకాంత్ రాజం మల్లేశం ,తిరుపతి ,బాబా సాదిక్ హైదర్, రవి ,భానుచందర్ ,రాజేందర్ ,మహేష్ సాగర్ ,గణేష్ ,యుశాల్ ,శ్రావణ్ పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశానికి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ...**

**భూపాలపల్లి రూరల్, మార్చి 04, ప్రభాతవార్త:**

తెలంగాణ క్రీడా పాఠశాలల లో ప్రవేశానికి అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణా క్రీడా పాఠశాల ఆహ్వాన పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..202627 సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్ లో 10 బాలురు మరియు 10 బాలికలు చొప్పున 202627 సంవత్సరానికి గాను నాల్గవ తరగతిలో ప్రవేశానికి ఎంపిక కొరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయము, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో మండల స్థాయి మరియు జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నాము. అర్హులు అయిన అభ్యర్థులు విద్యార్థిని, విద్యార్థులు వెబ్ సైట్ లో తేది : 26.02.2026 నుండి 04.03.2026 లోపు పేరు నమోదు చేసుకోగలరు. ఎంపికలకు వచ్చే అభ్యర్థుల వయస్సు 4వ తరగతి కొరకు 8 సంవత్సరాలలోపునాల్గవ తరగతి చదువబోతున్న విద్యార్థులు అర్హులు. మండల స్థాయి పోట్టిలు తేది. 13.03.2026 నుండి 17.03.2026 లోపు మండల విద్య అధికారి ద్వారా నిర్వహించబడును మండల స్థాయిలో ఎంపికైన 4వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయి ఎంపికల తేదిని త్వరలోనే తెలియచేస్తామనీ అంబేద్కర్ స్టేడియం, కృష్ణ కాలనీ , భూపాలపల్లి లో నిర్వహించబడును. రాష్ట్ర స్థాయిలో జరుగు ఎంపిక తేది: 27.04.2026 నుండి 01.05.2026 వరకు జరుగును. మండల మరియు జిల్లా స్థాయి క్రీడా పోటిలకు హాజరగు విద్యార్థిని, విధ్యార్థులు ధ్రువ పత్రలు ఒరిజినల్ మరియు జిరాక్స్ కాపిలు తీసుకురావాలనిప్రస్తుత పాఠశాల నుండి వయస్సు స్టడీ సర్టిఫికేట్. ఎమ్మార్వో/ పంచాయతీ/ మున్సిపాలిటీ/ కార్పొరేషన్ నుండి జనన నమోదు ధృవీకరణ పత్రం. 3వ తరగతి పురోగతి నివేదికల కాపీలు. ఆధార్ కార్డ్ ,కుల ధృవీకరణ పత్రం ,

## విధ్యార్థుల అభ్యసన సామర్థ్యాల ప్రదర్శనే లక్ష్యంగా బాలమేళ

**టేకులపల్లి మార్చి 4 ప్రభాతవార్త :** టేకులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు తెకులపల్లి కాంప్లెక్స్ లెవల్ బాలమేళ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ప్రదర్శన కార్యక్రమము కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ మెరుగు శ్రీనివాస్ , గూగులోత్ నరేష్ గారు మరియు కాంప్లెక్స్ సెక్రటరీ బాణోత్ లక్ష్మా ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమంలో ఒకటవ తరగతి నుంచి ఐదోవ తరగతి వరకు సర్కారు బడులో ప్రాథమిక స్థాయిలో రాయటం, చదవటం తో పాటు మోలిక, గణిత భావనల అభివృద్ధే లక్ష్యంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరచడానికి , పిల్లల చేత కథలు చెప్పించడం, ఆటలు, పాటలు మరియు సృజనాత్మక ప్రదర్శనలు లక్ష ్యంగా బాలమేల నిర్వహించటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకూ బహుమతులు అందజేశారు. అనంతరం భద్రాద్రి జిల్లా స్థాయిల్లో టేకులపల్లి కాంప్లెక్స్ నుండి బహుమతులు అందుకున్న వాగొడ్డు తండ ఉపాద్యాయులు బాణోత్ లక్ష్మా , నరేష్ నాయక్ , రోళ్ళ పాదు ఉపాద్యాయులు మంగిలాల్ గారిని , మండల ఉత్తమ ఉపాద్యాయులు రాంబాబు, వెంకట్రం, సుజాత, నరేష్, హతిరం ను శాలువాతో సత్కరించారు... ఈ కార్యక్రమంలో రోళ్ల పాదు విధ్యార్థులు నృత్య ప్రద్శనలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.... ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ నుండీ పన్నెండు పాఠశాలల విద్యార్థులు, ఉపాద్యాయులు బుటాసింగ్ , విరన్న , పద్మా,ఉమ , మమత మరియు వాళ్ళమ్మ , పాల్గొన్నారు..



## ట్రంప్ హింసకాండ చర్యను ఖండించాలి: సిపిఎం

దమ్మపేట, మార్చి 4 ప్రభాతవార్త:
ముడి చమురు నిల్వలున్న దేశాలపై ఆటవిక రాజ్యాన్ని తలపించేలాగా అమెరికా అధ్యక్షులు ట్రంప్ చేస్తున్న హింసకాండ చర్యను ప్రజాస్వామ్యక వాదులు ఖండించాలని సిపిఎం నాయకులు కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంల బుధవారం జరిగిన సమావేశంలో మండల కార్యదర్శి మొరంపూడి




శ్రీనివాసరావు, మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నియంత త్వాన్ని విడనాడాలని, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుల ఆంక్షలు తలొగ్గారు అన్నారు. ఇరాన్ ఇరాక్ వెనిజులా తదితర చిన్న చిన్న దేశాలపై అమెరికా పెత్తనం అధికమైందని ఆయా దేశాల్లో ఉన్న ఖనిజ సంపాదన సహజ సంపాదన దోచుకునేందుకు అమెరికా అధ్యక్షులు ట్రంప్ అప్రజాస్వామికంగా వ్యవహరించుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు రావుల శోభన్ బాబు, మొరంపూడి కేశవరావు, ఆబోతు చెన్నకేశవులు, కొప్పుల శ్రీనివాసరావు, శాఖా కార్యదర్శులు సిహెచ్ బ్రహ్మయ్య నారపోగు అనిల్ కుమార్, ఎస్ కే జాన్ పాషా, మోటేపల్లి ధర్మయ్య, సత్యం, లక్ష్మణరావు, భీముడు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో మానవత్వం చాటుకున్న 14వ వార్డు కౌన్సిలర్

అశ్వారావుపేట రూరల్, మార్చి 4 ప్రభాతవార్త:
కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండగా 14వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి 14వ వార్డు పరిధిలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న



ఒక వ్యక్తి పరిస్థితి విషమించడంతో అర్ధరాత్రి సమయంలో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ వ్యక్తి మరణంతో ఆ ఇంట విషాద ఛాయలు అలముకున్నాయి. విషయం తెలుసుకున్న 14వ వార్డు కౌన్సిలర్ భూక్య ఉదయ్ జ్యోతి తరపున ఆమె భర్త ప్రసాద్ వెంటనే అక్కడికి చేరుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇస్తూ, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వంతుగా ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్నప్పుడు స్పందించి సాయం చేసినందుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట అర్బన్, మార్చి 4 ప్రభాతవార్త:
స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1వ వార్డులో శ్రీశ్రీశ్రీ మద్దిరావమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలో ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, కౌన్సిలర్‌లు దేరంగుల ప్రసాద్, దగ్గుమల్లి మోనిక, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాప్రతినిధుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మార్చి 4 ప్రభాతవార్త:
నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నికలలో వార్డు సభ్యులుగా గెలుపొందిన అభ్యర్థులకు మండల స్థాయిలో మూడు విడతలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ శిక్షణ కార్యక్రమాల మొదటి విడత తరగతులకు బుధవారం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వ్యవస్థ గ్రామాల అభివృద్ధికి మొదటి మెట్టు అని పేర్కొన్నారు. అభివృద్ధి పరిశుభ్రత, తాగునీరు, విద్య,



ఆరోగ్యం వంటి అంశాలలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి కర్తవ్యమని గ్రామాల్లో పారదర్శకంగా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయాలని, గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా సమన్వయంతో పరిష్కరించాలని పిలుపునిచ్చారు. మూడు విడతలుగా నిర్వహించనున్న ఈ శిక్షణలో గ్రామపాలన విధానం నిధుల వినియోగం అభివృద్ధి పనుల పర్యవేక్షణ గ్రామసభల నిర్వహణ వంటి అంశాలపై పూర్తి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రవికుమార్, ట్రైనింగ్ ఆఫీసర్‌లు రాజేశ్వరరావు, రామ్మూర్తి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు పాల్గొన్నారు.

## విబి జీరామ్‌జీ పథకానికి వ్యతిరేకంగా పోరాడాలి

అశ్వారావుపేట రూరల్, మార్చి 4 ప్రభాతవార్త:
మహిళల ఉపాధికి నష్టం కలిగించే విబి జీ రామ్‌జీ పథకానికి వ్యతిరేకంగా పోరాడాలని మాస్‌లైన్ అనుబంధ ప్రగతిశీల మహిళ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మాస్ లైన్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా గోకినపల్లి గంగ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సదస్సులో పి ఓ డబ్ల్యు డివిజన్ కార్యదర్శి తోడం దుర్గమ్మ మాట్లాడుతూ 1908 సంవత్సరంలో



పరిశ్రమల్లో పని చేసే మహిళా కార్మికులు, పని గంటల తగ్గింపుకు, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేతనాల పెరుగుదల కోసం పోరాడి హక్కులు సాధించుకున్న రోజు అని అన్నారు. ఈనాడు యుగాలు మారిన, తలరాతలు మారిన, మారనిది మహిళల తలరాతలేనని అన్నారు. సమానత్వం, అనిచివేత, వివక్ష, పురుషాధిక్యత వంటి సమస్యలు సమసి పోలేదని, మహిళా లోకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగటమే మార్చి 8 సందర్భంగా మన కర్తవ్యం అని పిలుపునిచ్చారు. అన్ని రకాల దోపిడీలకు వ్యతిరేకంగా మహిళలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, పివైఎల్ మండల కార్యదర్శి కుంజా అర్జున్, ప్రగతి శీల మహిళ సంఘం పి ఓ డబ్ల్యు మండల నాయకురాలు కంగాల భూలక్ష్మి, కొమరం చిన్న లక్ష్మి, కంగాల వీరమ్మ, పూనెం దుర్గ, కుంజా లక్ష్మి పాల్గొన్నారు.




## పరీక్షకు ప్యాడ్లు పంపిణీ

దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
దమ్మపేట మండలం మల్కారం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి



చదువుతున్న విద్యార్థులకు దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారు 30 మంది పిల్లలకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఊటుకూరు వెంకట్ దాతల సహాయ సహకారాలతో విద్యార్థులకు పరీక్షలకు ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. కార్యక్రమంలో శ్రీరాముల ప్రసాద్, కొనుసోతు చిట్టిబాబు, రావూరి వీరయ్య, దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా ఇన్చార్జి గిద్దా కొండయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం రాజమండ్రి రహదారిపై సర్వే

దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
ఖమ్మం, రాజమండ్రి జాతీయ రహదారిపై వాహనాలను ఎన్ హెచ్ ఎఐ ఆధ్వర్యంలో మందలపల్లి సమీపంలో సర్వేలు నిర్వహించారు. గంటకు ద్విచక్ర, పెద్ద వాహనాలు ఎన్ని వెళ్తున్నాయో రెండు రోజులపాటు సర్వే



చేశారు. ఈ వాహనాలు ఎక్కడి నుంచి గమ్య స్థానాలకు చేరుకుంటాయో పూర్తిస్థాయిలో నమోదు చేశారు. త్వరలో ఖమ్మం, దేవరపల్లి 365 బిజీ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ సర్వే నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మే నెల ఆఖరకు గ్రీన్ ఫీల్డ్ హైవే సిద్ధం అవుతుందని అధికారులు ప్రకటించారు. ఈ సర్వేలో గ్రీన్ ఫీల్డ్ పై వెళ్లే వాహనాలు ఫోను ఖమ్మం, రాజమండ్రి జాతీయ రహదారిపై ఎన్ని వాహనాలు వెళుతున్నాయని అంచనాలకు ఈ సర్వే నిర్వహించినట్లుగా తెలుస్తుంది. ఆంధ్రాలోని జీనుగు మిల్లి నుంచి రాజమండ్రి వరకు పోలవరం మీదుగా ఎన్ హెచ్ ఏఐ ఆధ్వర్యంలో ఇదివరకే పనులు ప్రారంభమయ్యాయి. ఖమ్మం నుంచి జీనుగుమిల్లి వరకు రోడ్డు విస్తరించాలని ఎన్ హెచ్ ఏ అధికారులు ప్రతిపాదనలు పంపినట్లు తెలిసింది. రోడ్డు ఇరువైపులా 55 అడుగుల మేర రహదారిని విస్తరించడంతో పాటు ఈ రహదారి గుండా వెళ్లే గ్రామాలలో సైన్ డ్రైన్స్ నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారుల ద్వారా తెలిసింది. గ్రీన్ ఫీల్డ్ హైవేపై భారం లేకుండా ఏజెన్సీ ప్రాంతాలకు జాతీయ రహదారి సౌకర్యం కలిగించడమే దీని ఆలోచన గా ఉంది.

## ముగిసిన వ్యవసాయ విద్యార్థుల శిబిరం

### ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, మార్చి 4 ప్రభాతవార్త:
అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సేవా పథకం (ఎనఎసఎస్) ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమం మల్లాయిగూడెం గ్రామంలో బుధవారంతో ఘనంగా ముగిసింది. కళాశాల అసోసియేట్ డీన్ డా. హేమంత కుమార్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు సాగిన ఈ శిబిరం గ్రామాభివృద్ధి, విద్యార్థుల సేవా స్ఫూర్తి, సామాజిక బాధ్యతలను ప్రతిబింబించింది. ముగింపు కార్యక్రమానికి శాసనసభ సభ్యులు జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ తాను కూడా ఒకప్పుడు ఎనఎసఎస్ వాలంటీర్‌గా పనిచేసిన అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. విద్యతో పాటు సేవా భావం కూడా అవసరం. శిబిరం ముగిసిన తర్వాత కూడా సమాజానికి తోడ్పడే దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొన్న ఎనఎసఎస్ వాలంటీర్ కావ్యను ఎమ్మెల్యే ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్‌లు, పెద్దలు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.



## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేత అందజేసిన సోషల్ వర్కర్ , లతీఫ్

*వైరా రూరల్ మార్చి 4 ప్రభాతవార్త*

వైరా మండలం సిరిపురం కేజీ జడ్పీఎస్ఎస్ పాఠశాల లో 10వ తరగతిచదువుతున్నవిద్యార్థులకు గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు , ఉప సర్పంచ్ , జంగా పుష్పావతి ముఖ్యఅతిథిగా పాల్గొని 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేసినారు



మరియు. తల్లాడ మండలం , పాతపినపాక జడ్పీ ఎస్ఎస్ 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పరీక్ష సామాగ్రిని అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సమాజ సేవకుడు లతీఫ్ మాట్లాడుతూ మార్చి 14 నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభోత్సనందున ప్రతి విద్యార్థి భయపడకుండా పట్టుదలతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి మన పాఠశాలకి మన గ్రామానికి మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తూ విద్యార్థులకు అభినందనలు ఈ కార్యక్రమానికి , సిరిపురం గ్రామపంచాయతీ సర్పంచ్ , శెట్టిపల్లి శ్రీనివాసరావు మరియు ఉప సర్పంచ్ జంగా పుష్పవతి షేక్ కతీజాబి , నూర్జహాన్ , అమ్మ కమిటీ చైర్మన్ ఇనపనూరి కృష్ణవేణి , గ్రామ పెద్దలు మరియు ప్రధానోపాధ్యాయురాలు , సూర్య కుమారి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

## హోలీ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

*కారేపల్లి మార్చి 4 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కారేపల్లి లో బుధవారం జరిగిన హోలీ



వేడుకల్లోజిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు గ్రామ యువకులతో హోలీ ఉత్సవాలలో పాల్గొని రంగులు చల్లుకొని యువకులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఇమ్మడి మాట్లాడుతూ... హిరణ్యకసపుడు మంచి పై చెడు చేసిన కారణంగా హోలీ జరుపుకుంటున్నామని ఎప్పటికైనా మంచి గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో భరత్ నగర్ కాలనీ యూత్.యాదవ నగర్ యూత్. బిసి కాలనీ యూత్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పలువురిని ఆశీర్వదించిన మట్టా దయానంద్

*తల్లాడ, మార్చి 04, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో పలువురు నూతన దంపతులను జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆశీర్వదించారు. బిల్లుపాడు, తల్లాడ, అన్నారుగూడెం, బాలపేట గ్రామాల్లో నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, జక్కంపూడి కిషోర్, పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాస రావు, దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము, గోవిందు శ్రీనివాసరావు, మారెళ్ళ మల్లిఖార్జున్, తాళ్ళ జోసెఫ్, దీవెల కృష్ణయ్య, జక్కంపూడి చంద్రశేఖర్, సర్పంచ్ ఎనిక కృష్ణవేణి, సామినేని రామప్పారావు, గణేశుల రవి తదితరులు పాల్గొన్నారు.



## పినపాకలో ఘనంగా శ్రీరామనవమికి ఏర్పాట్లు

*తల్లాడ, మార్చి 04, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో గల శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా రాముల వారిని పెళ్లికొడుకును చేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా



ఆలయ కమిటి ఆధ్వర్యంలో మహిళలందరూ సామూహికంగా పసుపు కొట్టి, తలంబ్రాలు కలిపే కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమిను పురస్కరించుకుని ఆలయ చైర్మన్ నర్వనేని లక్ష్మణరావు ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉండటం కోసం చలువ పందిళ్ళు కూడా ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు రఘురామాచార్యులు, శ్రీ కృష్ణాచార్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరామనవమి నాడు కళ్యాణం అనంతరం అన్నదానం కూడా ఏర్పాటు చేయనున్నారు.

## ట్రాన్స్‌కో సిబ్బందికి సన్మానం

*తల్లాడ, మార్చి 04, ప్రభాతవార్త*

తల్లాడ సబ్‌స్టేషన్ పరిధిలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ట్రాన్స్‌కో సిబ్బందిని ఏడిఈ ఎన్. సతీష్, ఏఈ రాయల ప్రసాద్ సన్మానించారు. ఈ




కార్యక్రమంలో ఫోర్‌మెన్, సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్, అసిస్టెంట్ లైన్‌మెన్, స్పాట్ బిల్డర్స్, సబ్‌స్టేషన్ ఆపరేటర్లను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏడిఈ సతీష్, ఏఈ రాయల ప్రసాద్ మాట్లాడుతూ విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనల మేరకు పనిచేస్తూ భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పోస్టల్ శాఖ చేయూత

### రెండు లక్షల రూపాయల బీమా చెక్కు అందజేత

*కారేపల్లి: మార్చి 4 ప్రభాతవార్త*

ఇటీవల మృతి చెందిన తండా గ్రామ సర్పంచ్ భూక్య తులసీరామ్ కుటుంబానికి పోస్టల్ శాఖ ఇన్సూరెన్స్ పాలసీ కింద వచ్చిన రెండు లక్షల రూపాయల చెక్కును బుధవారం ఇంచార్జ్ బోటి తండా సర్పంచ్ మంగీలాల్ అందజేశారు .సింగరేణి మండల పరిధిలోని బోటితండా గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య తులసీరామ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.గతంలో పోస్ట్ ఆఫీస్ ద్వారా తన పేరు మీద పీఎంజేజేబివై ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడం జరిగింది.ఈ పాలసీ ద్వారా వచ్చిన భీమా మొత్తం 2 లక్షల రూపాయల సంబంధించిన చెక్కును బోటి తండా సర్పంచ్ బాదావత్ మంగీలాల్,జిల్లా పోస్టల్ సూపర్డెంట్ వీరభద్ర స్వామి చేతుల మీదుగా బుధవారం తులసీరామ్ సతీమణి విజయలక్ష్మి కు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐపీఓ,ఎంఓలు,ఐపిపిబి మేనేజర్లు,బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సాయి,పోస్టల్ సిబ్బంది బి రామకృష్ణ,జి శరణ్,జె విజయ్ , యశ్వంత్,జవహర్,నవీన్, ప్రత్యూష ,రమ్య,గ్రామస్తులు పాల్గొన్నారు






## ప్రజా హృదయ నేత మాజీ మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి

### మాస్ నేత సేవలు మరువలేనివి ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

*కామేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త:*

మాజీ మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి ప్రజా హృదయ నేత అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకు లు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర యువజ న కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,జిల్లా కాంగ్రెస్ నా యకులు షేక్ ఫత్తే మహమ్మద్,తోటకూరి శివయ్య, మానుకొండ రాధా కిషోర్, మద్ది ని నరసింహారావు,నంద్యాల రవీందర్ రెడ్డి అన్నారు.కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రామ్ రెడ్డి



వెంకట్ రెడ్డి విగ్రహం వద్ద వెంకట్ రెడ్డి 10వ, వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు.వారు పార్టీకి, ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. పేదలకు అన్నదానం, పం డ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో ప్రసంగించారు. మరువురాని మహానేత వెంకట్ రెడ్డి అన్నారు.వారి ఆశ య సాధనకు పార్టీ శ్రేణులు కృషి చేయా లని పిలుపునిచ్చారు.మాస్ నేత వెంకట్ రెడ్డి ప్రజల మదిలో చెరగని ముద్ర వేసు కున్నారని కొనియాడారు.అందరికీ ఆదర్శ కాంగ్రెస్ నేత వెంకట్ రెడ్డి అన్నారు.వెంక ట్ రెడ్డి చూపిన బాటలోనే పార్టీ శ్రేణులు పయనించాలని కోరారు.రామ్ రెడ్డి కు టుంబానికి పార్టీతో పాటు తామంత ఎల్ల ప్పుడూ అండగా ఉంటామని అన్నారు. ఘనంగా నిర్వహించిన వర్ధంతి కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరె డ్డి, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నా థ్ రెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య,బొడ్డు లక్ష్మీ నారాయణ,మాజీ సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,ధనియాకుల హ నుమంతరావు, సర్పంచ్ ఇట్టా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అరెమ్ రవి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు,ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ మిత్ర,దాని యల్, నల్లమోతు వెంకట నరసయ్య, భూక్య సీతారాములు, సూదనపు కోట య్య, బోడ రాజేష్,వినోద్,గోపి, కిన్నెర నాగయ్య, దారా సుందర్ రావు, భానోత్ నరసింహ నాయక్, ఎడ్లపల్లి శేషగిరిరా వు, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటే శ్వర్లు, నాగండ్ల జగ్గయ్య,సర్పంచులు, ఉప సర్పంచ్ లు,పార్టీ నాయకులు,కార్యకర్త లు,మాజీ ప్రజా ప్రతినిధులు,వెంకట్ రెడ్డి అభిమానులు భారీగా పాల్గొన్నారు.



## జేవిఆర్‌ఓసిలో హోలీ పండుగ....



సత్తుపల్లి మార్చి 4 ప్రభాతవార్త :
సత్తుపల్లి జేవిఆర్ ఓసి లో కార్మికుల మధ్య హోలీ సంబరాలు ఎఐటియుసి కార్యదర్శి సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ రంగుల హోలీ పండుగ మీ ఇంట సుఖశాంతుల చిరు జల్లులు కురిపించాలని, హోలీ రంగులు మీ జీవితాన్ని ఆనందమయం చేయాలని, మీరు అనుకున్నవన్నీ నెరవేరాలని ఆశిస్తున్నాను అన్నారు.అదేవిధంగా రంగుల హోలీ.. అందరి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలి కోరుకుంటూ,ప్రేమ, స్నేహాల కలయిక మధ్య ఈ హోలీ జరుపుకోవాలని కోరుకుంటూ సత్తుపల్లి కార్మికులకు కార్మిక కుటుంబాలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## జేవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం

– ప్రారంభించిన కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ మట్ట..




సత్తుపల్లి మార్చి 4 ప్రభాతవార్త:
సత్తుపల్లి జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న 41 రోజుల విద్యా దీక్ష ప్రోగ్రాం కు అనుబంధంగా బుధవారంనాడు మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రణాళిక అభివృద్ధి కమిటీ అధ్యక్షులు డా మట్టా దయానంద్ విజయకుమార్ సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహానాకమల్ పాషాలు పాల్గొని మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభించారు..ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ఈ మధ్యాహ్నభోజన పథకం చాలా ఉపయోగపడుతుంది అని అన్నారు.విద్యార్థులలో శారీరక మానసిక వికాసం చెందాలంటే సరైన పోషక ఆహారం అవసరం అని ఆ దిశగా ప్రయత్నం చేస్తున్న కళాశాల సిబ్బంది కృషిని డాక్టర్ మట్టా దయానంద అభినందించారు. సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ రెహానా బేగం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని వినియోగించుకొని చదువులల్లో రాణించి మంచి ఫలితాలను సాధించాలి అని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా ఎన్ గోపి మాట్లాడుతూ కళాశాల సిబ్బంది స్థానిక దాతల సహకారంతో ఇంతటి మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గున్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలి...

- పాఠశాలలు, వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం

- జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, మార్చి 4 ప్రభాతవార్త:
జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా, సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ముందుగా జిల్లా అధికారులతో సమగ్ర దిశానిర్దేశం నిర్వహించారు. అనంతరం జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, వార్డు అధికారులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి–పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం – ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు, చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి (అరైవ్ అలీవ్) కార్యక్రమం హోం, రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్–సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు మరియు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత మరియు రక్షణ – డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు.మే 4 నుండి మే 9 వరకు రైతులు (వ్యవసాయం( అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులు–విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.మే 18 నుండి మే 23 వరకు యువత మరియు క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు.మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.ఈ 99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6న ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో కార్యాచరణపై గౌరవ మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు.మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడి–పొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు .మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు. వార్డు అధికారులతో మాట్లాడుతూ... తమ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు స్థితి, గ్రౌండ్ లెవెల్ పురోగతి, పెండింగ్ కారణాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త వాహనాలు, డ్రైనేజీ విస్తరణ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధం అత్యంత ముఖ్యమైన అంశమని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, మిషన్ భగీరథ ఈఈ లు తిరుమలేష్, నలిని, ఆర్ అండ్ బి నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ శ్రీలత సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కల్లూరు మున్సిపాల్ చైర్మన్, పాలకమండలిని సత్కరించిన చౌదరి హోటల్ అధినేత బాబు

కల్లూరు, మార్చి 04, ప్రభాతవార్త:




కల్లూరు ఎన్ఎస్ పి లో గల చౌదరి హోటల్ అధినేత చౌదరి బాబు బుధవారం కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ అందరిని ఘనంగా సన్మానించారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో మూడు, నాలుగు వార్డుల కౌన్సిలర్లను తమ వ్యక్తిగత పార్టీ అభివృద్ధికై సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్, పొంగులేటి శ్రీనన్న ఆదేశానుసారం కౌన్సిలర్లను గెలిపించడం జరిగిందని డబల్ బెడ్ రూమ్ లో కాలువ ఉండుటవలన ప్రమాదాలకు గురవుతున్నారని కాలువ కట్టకు సుమారు లక్ష 1. 70 వేల రూపాయల వ్యయంతో మెస్ ఏర్పాటు చేయించి జరిగేదని బుధవారం రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ తో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 20 వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, చల్లగుండ్ల వెంకటేశ్వరరావు చౌదరి, ఏఎంసి చైర్మన్ బాగ్నా నీరజా చౌదరి, టౌన్ కమిటీ అధ్యక్షుడు , ఉస్మాన్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు యువసేన సమితి భరోసా...

- వెయ్యి మంది విద్యార్థులకు డాక్టర్ మట్టాచే పరీక్ష ప్యాడ్లు పంపిణీ....

సత్తుపల్లి మార్చి 4 ప్రభాతవార్త :
పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు త్వరలో జరగనున్న వార్షిక పరీక్షల్లో ఉపయోగపడే విధంగా యువ సేవాసమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. సత్తుపల్లి పాత సెంటర్లోని ప్రభుత్వ యు పిఎస్ పాఠశాలలో చదువుతున్న వెయ్యి మంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బుధవారం మట్టా దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగ పరీక్ష ప్యాడ్లను అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు యువసేన సమితి ప్రోత్సహిస్తూ దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు కు ముందుకు వస్తున్నందుకు ఆ సమితి సభ్యులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అవసరమైన కనీస వసతులు కల్పించడం ద్వారా వారిని ఉన్నత చదువులు వైపు ప్రోత్సహించడమే ప్రధాన లక్ష ్యం అని యువసేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జొన్నలగడ్డ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా కమలపాషా, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు , కాంగ్రెస్ నాయకులు బొంతు వేణు ,యువసేవ సమితి డైరెక్టర్ దుగ్గిరాల నరేష్, కుమార్ నాయుడు, ఇంచార్జి ఈదుల ప్రిన్స్, సింగిపోగు రాము, షేక్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.



## అంబురాన్నింటిన హోలీ సంబురాలు

**నేలకొండపల్లి, మార్చి 4 (ప్రభాతవార్త):**

నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు రాయపూడి రోహిత్ ఆధ్వర్యంలో



రంగుల పండగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాజస్థాన్ కు చెందిన యువత ఆటా, పాటలతో సందడి చేశారు. రంగులు చల్లుకుంటూ కేరింతలో ఉత్సాహం నడుమ వేడుకలు నిర్వహించారు. మంగాపురం, పైనంపల్లి, ఆజయతండా, రాజేశ్వరపురం, బోదులబండ తదితర గ్రామాలలో యువత, మహిళలు, చిన్నారులు హోలీ వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. యువత బైక్ విన్యాసాలు చేశారు. రంగులు చల్లుకుంటూ యువకులు, మహిళలు పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు. బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, బచ్చలకూరి నాగరాజు లు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

**నేలకొండపల్లి మార్చి 4 (ప్రభాతవార్త**

విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు వెల్లడించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం రాయగూడెం గ్రామం లోని అంగన్వాడి కేంద్రం నందు గ్రామానికి చెందిన బోయిన గోపిమాధవి దంపతుల కుమార్తె



పావనిశ్రీ అన్నప్రాసన్న వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణుహాజరై చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి ఆశీర్వదించారు. అలాగే, అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన ఆహార నాణ్యతను పరిశీలించారు. పిల్లలతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలకు పెడుతున్న ఆహారంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసి మంచి ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయగూడెం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ సూరేపల్లి ప్రేమ్ కుమార్, అంగన్వాడి టీచర్లు సూరేపల్లి సుజాత, ఎన్నబోయిన విజయ, శ్రీలత సామ్రాజ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లోకల్ హాలీడే పేరుతో జాలిడేలో ఉపాధ్యాయులు

**జిల్లా కలెక్టర్ మాట వినకుండా సెలవు మంజూరు**

**పేద విద్యార్థులకి నాణ్యమైన విద్య అందేనా..?**

**మండలంలో అందని ద్రాక్షగా ప్రభుత్వ విద్య**

**ఇష్టారాజ్యంగా ప్రభుత్వ ఉపాధ్యాయుల తీరు**

**కూసుమంచి, మార్చి 4 (ప్రభాతవార్త) :**

దేవుడు వరమిచ్చినా ఎవరూ కరుణించని విధంగా మారింది కూసుమంచి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల పని తీరు. పేద విద్యార్థులకు నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంటే కొందరు ఉపాధ్యాయులు తీరు మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా కొందరు ఉపాధ్యాయులు వారి వ్యక్తిగత అవసరాల కోసం ఇష్టానుసారంగా పాఠశాలలకి సెలవులను ప్రకటిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.

**ఈసీఆర్ (ఎర్లీ చైల్డ్ రీడ్) అట్టడుగున కూసుమంచి**

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఎర్లీ చైల్డ్ రీడ్(ఈసీఆర్) పేరుతో ప్రతి విద్యార్థికి తప్పకుండా చదవడం రావాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో సీఎం రేవంత్ రెడ్డి నుండి ప్రశంసలను కూడా అందుకున్నారు. ఇదిలా ఉండగా ఈ కార్యక్రమం అమలులో కూసుమంచి మండలం జిల్లాలోనే అట్టడుగులో ఉండటం శోచనీయం. ఇటీవల జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఎర్లీ చైల్డ్ రీడ్ పై హెడ్ మాస్టర్ లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలకి లోకల్ హాలిడే ఇవ్వకూడదని తెలిపారు. అయినప్పటికీ పలువురు పాఠశాల హెడ్ మాస్టర్ లు ఆయన మాటను లెక్క చేయకుండా మూడు కి మించి లోకల్ హాలిడేలను ప్రకటించారు.

**మూడు కి మించి లోకల్ హాలిడేల ప్రకటన..?**

ప్రతి విద్యాసంవత్సరంలో ఉండే మూడు లోకల్ హాలిడేలను జూలై నెలలో సీత్లా భవాని, సెప్టెంబర్ నెలలో గణేష్ నిమజ్జనం, ఫిబ్రవరిలో శివరాత్రి మరుసటి రోజున లోకల్ హాలిడే ప్రకటించి మూడు సెలవులను వినియోగించుకున్నారు. కానీ హోళీ పేరుతో కొన్ని పాఠశాలలు నాలుగో లోకల్ హాలిడే ను 'దొరికితేనే దొంగ' అన్న వ్యవహారంతో ప్రకటించినట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం. వీటిల్లో కూసుమంచి కాంప్లెక్స్ పరిధిలోని లాల్ సింగ్ తండా, సంధ్య తండా, గైగోళ్ళపల్లి, ఉదుతలగూడెం, హట్యాతండా, తురకగూడెం, చౌటపల్లి, పూరియా తండా, ఎర్రగడ్డతండా, దుబ్బతండా, మల్లేపల్లి కాంప్లెక్స్ పరిధిలోని కోక్యాతండా, గన్యా తండా, గంగబండతండా, లింగరాంతండా, బూరేనిగుట్ట తండా, గట్టు సింగారం, తుమ్మల తండా, అజ్మీరా హిరామన్ తండా, జక్కేపల్లి ఎస్సీ కాలనీ, అదే విధంగా జీళ్ల చెరువు కాంప్లెక్స్ పరిధిలోని పోచారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకి ఆయా పాఠశాలల హెడ్ మాస్టర్ లు బుధవారం లోకల్ హాలిడేను ప్రకటించగా నాయకన్ గూడెం కాంప్లెక్స్ పరిధిలోని ఏ ఒక్క పాఠశాల కూడా లోకల్ హాలిడే ఇవ్వలేదు. అయితే నాలుగో లోకల్ లోకల్ హాలిడే విషయం బట్టబయలు కాకుండా పలువురు పాఠశాల హెడ్ మాస్టర్ లు ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికలను తారుమారు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.

**ఎక్కువ సెలవులు తీసుకుంటే చర్యలు తీసుకుంటాం : ఎంఈఓ రాయల వీరస్వామి**



పరిమితికి మించి లోకల్ హాలిడే వినియోగం పై మండల విద్యాధికారి రాయల వీరస్వామి ను మీడియా పరంగా చరవాణిలో వివరణ కోరగా లోకల్ హాలిడే లను మూడు కంటే ఎక్కువ తీసుకోవడానికి వీలు లేదని, ఎవరైనా పాఠశాలలకు ఎక్కువ సెలవులు ప్రకటిస్తే విచారణ చేపట్టి సంబంధిత ఉపాధ్యాయులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అంకమ్మ తల్లి జాతర లో ప్రభల సందడి

**నేలకొండపల్లి, మార్చి 3 (ప్రభాతవార్త):**

చెరువుమాదారం గ్రామంలో జరుగుతున్న శ్రీ అంకమ్మ తల్లి జాతరను పురస్కరించుకుని రెండో రోజైన బుధవారం అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించారు. దేవాలయంలో అమ్మ వారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో ప్రభల ఊరేగింపు కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు పోటీ పడి ప్రభలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ప్రభలను తిలకించేందుకు పరిసర ప్రాంతంలో పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. జాతరతో గ్రామంలో సందడి నెలకొంది. అంకమ్మ దేవాలయం కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో జాతర వేడుకలు కన్నుల పండుగా జరుపుతున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరువు మాదారం గ్రామ సర్పంచ్ సర్పంచ్ అమరగాని యల్లయ్య తో పాటు పాలకవర్గం సభ్యులు, దేవాలయం, కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.






## పురుగు మందుల దుకాణాల్లో డీఏవో తనిఖీలు

**కూసుమంచి, మార్చి 4 (ప్రభాతవార్త) :**

పురుగు మందుల డీలర్లు రైతులకు నాణ్యమైన మందులు విక్రయించాలని, ధరల సూచికను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని డీఏవో పుల్లయ్య షాపు యజమానులకు ఏవో రామడుగు వాణి సమక్షంలో సూచించారు. బుధవారం కూసుమంచి, పాలేరు, నరసింహులగూడెం, కోక్యాతండా, నేలపట్ల గ్రామాలలో పురుగుమందులు, ఎరువుల దుకాణాలను పరిశీలించారు. లైసెన్సులు, ఓఫారం లను పరిశీలించి తగు సూచనలు



ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులు యూరియా కొనుగోలు చేసుకోవాలని, యాప్ వాడటంలో ఇబ్బందులు ఉంటే ఏఈవోలను సంప్రదించాలన్నారు. డీలర్లు అందరూ పీసీలను, ఓ ఫారంలను జతపరచాలని సూచించారు. అనంతరం కూసుమంచి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య రైతులకు పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుగు మందులు పిచికారి చేసే సమయంలో చేతులకు గ్లౌజులు, కళ్ళకు కళ్ళద్దాలు, ముక్కు, నోరు కప్పి ఉంచేలా మాస్క్ , బట్టల పైన ఓవర్ కోటు వంటివి ధరించి పురుగుమందును పిచికారి చేయడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, పురుగుమందుల వాడే విషయంలో పురుగుమందుల డబ్బాలపై ఎరుపు, పసుపు, నీలం, ఆకుపచ్చ రంగులో ఉండే గుర్తులను పట్టి అవి ఏ మోతాదులో విషపూరితమైనవో ఉంటుందని కావున పంటలో చీడపీడల తీవ్రతను బట్టి పురుగుమందులను ఎంచుకోవాలని సూచించారు. కుసుమంచి గ్రామంలో కన్నబోయిన సురేష్ అనే రైతుతో " సేఫ్ యూస్ ఆఫ్ పెస్టిసైడ్స్ కిట్ " ను ధరింపజేసి పురుగుమందులు పిచికారి చేయించారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య**

**కూసుమంచి, మార్చి 4 (ప్రభాతవార్త) :**

మొక్కజొన్న రైతులు కత్తెర పురుగు వ్యాప్తిపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య సూచించారు. బుధవారం మండలంలోని జుజ్జులరావుపేట గ్రామంలో మొక్కజొన్న క్షేత్రాలను రైతుల సమక్షంలో ఏవో వాణి ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కత్తెరపురుగు మొక్కజొన్న పంటను ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందన్నారు. దీనివ్యాప్తి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, అందుకోసం అధికారులు సూచించిన ఎమామెక్టిన్ బెంజోయేట్ 5ఎస్ జీ 80గ్రాములు ఎకరానికి లేదా నోవాల్యూరాన్ 10ఈసీ 300గ్రాములు ఎకరానికి చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. అనంతరం కూసుమంచి గ్రామంలో వలంటీర్ల ద్వారా జరుగుతున్న డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వేను డీఏవో పరిశీలించారు. సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏవో వాణితో పాటు, ఏఈవోలు జానీ బాబా, నవీన్, రవీందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# దాహం తీరేదెన్నడు..?

**ఆర్వో నీరు లేకున్నా గుక్కెడు నీరు ఇవ్వండి**

**లీటర్ వాటర్‌కి 20 రూపాయలు**

**ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితుల దీనగాధ**



**ఖమ్మం వైద్య విభాగం మార్చి 4(ప్రభాతవార్త)**

ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఉమ్మడి జిల్లా నుండి కాకుండా పొరుగు జిల్లాలు అయిన మహబూబాబాద్, వరంగల్, నల్గొండ, సూర్యాపేట అదేవిధంగా పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుండి కూడా రోగులు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వైద్యం కోసం వస్తుంటారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే రోగులకు కనీసం తాగునీటి సౌకర్యం లేక రోగులు నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు.అసలే ఎండాకాలం తీవ్రమైన ఉష్ణోగ్రత తాకిడికి ఆసుపత్రిలో నీటి సౌకర్యం లేక మా దాహానికి దిక్కేదని రోగులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.మండుతున్న ఎండలకు వైద్యం కోసం ఆసుపత్రికి వస్తున్న రోగులకు కనీసం మంచినీటి సౌకర్యం కూడా కల్పించకపోవడంతో పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మార్చి మొదటి వారంలోనే ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నాయంటే ఇంకా రాబోయే రోజుల్లో ఏ విధంగా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. బుధవారం మీడియాలో వచ్చిన కథనం ప్రకారం అధికారులను అడగగ త్వరలో 4 వాటర్ ప్లాంట్లు, ఒక ఆర్వో సిస్టం ద్వారా నీటి సమస్య తీర్చనున్నట్లు సమాచారం. కాగా బాధితులు మండుతున్న ఎండలకు మొదలు ఆర్వో వద్దు తొలితగా దాతలు ఇచ్చిన ప్లాంట్ ను బాగు చేపించి పూర్వ వైభవం తీసుకొచ్చి వేసవిలో నీటి ఎద్దడిని తీర్చాలని పలువురు కోరుతున్నారు. ప్రతినిత్యం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వందలాది మంది రోగులు వారి బంధువులు చిన్నపిల్లలతో సైతం ఏదో ఒక సమస్యతో వచ్చిపోతుంటారు, ఈ సందర్భంలో ఆసుపత్రిలో తాగునీరు లేక ఆసుపత్రిలో ఉన్న క్యాంటీన్లో లీటర్ బాటిల్ కొనుక్కోవాలి అంటే ఆర్థిక స్తోమత లేని పేద మధ్యతరగతి వారు వాటర్ బాటిల్ కొనుక్కోవాలంటే అనేకరకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఆసుపత్రి అధికారులు స్పందించి దాతలు ఇచ్చిన వాటర్ ప్లాంట్ ను వినియోగంలోకి తీసుకురావాలని తమ బాధలను తీర్చాలని ఆసుపత్రికి వచ్చి పోయేవారు కోరుతున్నారు....

**వారం రోజుల నుండి తాగునీరు మేమే కొనుకుంటున్నాం వెంకటమ్మ మర్లపాడు సత్తుపల్లి**



గత నెల 28న ఆసుపత్రికి వస్తే డాక్టర్లు ఇంతవరకు పట్టించుకోలేదు. మార్చి 4న టెస్టు చేయగా కొన్ని పరీక్షలు ఇక్కడ చేశారు. మరికొన్ని టెస్టు కోసం ఖమ్మంలో ఒక ప్రైవేటు డయాగ్నొస్టిక్ సెంటర్ కి పొమ్మని సిబ్బంది చెప్పారు. ఈరోజు పరీక్షలు చేపించుకొని వచ్చే సరికి సమయానికి మధ్యాహ్నం 2.45 డాక్టర్ సమయంలో లేరు.

**గత ఐదు రోజులుగా మేము ఆసుపత్రి లో త్రాగునీరు లేక రోజు బయట నుంచి వాటర్ బాటిల్ కొనుక్కుంటున్నాం..... ఒక గంటలో ఐదు లీటర్ల మంచి నీరు వాడినం శ్రీలత అల్లిపురం ఖమ్మం..**



ఖమ్మం నగరంలోని అల్లిపురానికి చెందిన శ్రీలత తన వదినకు ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న ఆపరేషన్ అయిందని తనను చూసేందుకు వచ్చిన మాకు ఒక గంటలోనే ఐదు లీటర్ల మంచినీరు కొడక్కొట్టుకొని వాడినం. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వాటర్ ప్లాంట్ పనిచేయకపోవడంతో లీటర్కు 20 రూపాయల చొప్పున ఇచ్చి మంచినీరు కొనుగోలు చేస్తున్నాం. గతంలో ఆసుపత్రిలో మంచినీరు ప్లాంట్ ఉందని ఇప్పుడు అడిగితే అది పనిచేయడం లేదని చెప్తున్నారు, చిన్నపిల్లలను వెంట తీసుకొని వచ్చిన తాము మంచినీరు లేక క్యాంటీన్లో కొనుగోలు చేసి తాగుతున్నామన్నారు.



## గుప్తనిధుల కోసం తవ్వకాలు

**ఆలస్యంగా వెలుగుచూసిన ఉదంతం**

**చంద్రుగొండ ప్రభాతవార్త**

మండలకేంద్రం చంద్రుగొండలోని ఇద్దరు రైతులకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధుల తవ్వకాలు చేసిన ఉదంతం ఆలస్యంగా బుధవారం వెలుగుచూసింది. వివరాలిలా ఉన్నాయి. చంద్రుగొండలోని రైతులు మరకాల దుర్గారెడ్డి, మరకాల కృష్ణారెడ్డి అన్నదమ్ములకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఈ ఏడాది పత్తి సేద్యం చేశారు. పంట చేను మధ్యలో వేపచెట్టు కింద కాలభైరవ విగ్రహం ఉంది. విగ్రహాన్ని పక్కకు జరిపిన గుర్తు తెలియని వ్యక్తులు పెద్ద ఎత్తున తవ్వకాలు చేశారు. అనంతరం గోతిని పూడ్చేశారు. కొంతకాలం క్రితం జరిగిన ఈ సంఘటన అలస్యంగా వెలుగుచూసింది. కాలభైవుడి విగ్రహాన్ని వెలికిల పడేశారు. ఇది గమనించిన రైతులు భయంకంపితులైయ్యారు. ఈ అంశం ఆ నోట ఈ నోట చర్చనీయంశంగా మారింది. శ్రీనగర్ కాలనీకి సమీపంలో జరిగిన ఈ సంఘటనపై పోలీసులు విచారణ జరిపి నిందితులను శిక్షి ంచాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## అంబులెన్స్ కోఆర్డినేటర్లతో డిఎంహెచ్ఓ సమావేశం



**కొత్తగూడెం, మార్చి 4 ప్రభాతవార్త:**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లా కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ బుధవారం సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లాలోని 102, 108 అంబులెన్స్ వాహనాల కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో 102, 108 అంబులెన్స్ సేవలను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలను సురక్షి త ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గ్రామీణ, దూర ప్రాంతాల్లో కూడా వాహనాలు సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే ఆయా పరిధిలో అంబులెన్స్ వాహనాలను సిద్ధంగా ఉంచి గర్భిణీలు, బాలింతలు, ఇతర అత్యవసర రోగులకు తక్షణ సేవలు అందేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 102, 108 జిల్లా కోఆర్డినేటర్లు డిపిఎంవో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు...

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 4 ప్రభాతవార్త:**

జిల్లాలో బుధవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. గణితశాస్త్రం పేపర్-2తి, వృక్షశాస్త్రం పేపర్-2, రాజకీయ శాస్త్రం పేపర్-2 పరీక్షలు జిల్లాలోని 37 కేంద్రాల్లో నిర్వహించబడ్డాయి. మొత్తం 8,805 మంది విద్యార్థులకు గాను 8,584 మంది హాజరై, 221 మంది గైర్హాజరయ్యారు. ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు.

## బొగ్గు ఉత్పత్తి ఉత్పధాకతలపై సమీక్షా సమావేశం



**రుద్రంపూర్, మార్చి 4 ప్రభాతవార్త**

సింగరేణి కొత్తగూడెం ఏరియా జి.ఎం కార్యాలయంలో బుధవారంన కొత్తగూడెం ఏరియాలోని విభాగాధిపతులు, అధికారులతో జిఎం చాంబర్ నందు కొత్తగూడెం ఏరియాకు ఈ ఆర్థిక సంవత్సరం (202526)లో నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకతలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ... ఈ ఆర్థిక సంవత్సరం (2025 26) చివరి నెల మార్చిలోకి వచ్చామని ఈ సంవత్సరం కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణనకు మొదటి ప్రాధాన్యతను ఇస్తూ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని అందుకు కొరకు తీసుకోవలసిన చర్యల గురించి సంబంధిత వివిధ విభాగాల అధిపతులు, అధికారులతో చర్చించడం జరిగింది. అలాగే నూతనంగా అనుమతులు తీసుకున్న వికే కోల్ మైన్స్ నుండి మట్టి తొలగింపు పనులు త్వరిత గతిన పూర్తి చేసుకొని బొగ్గు వెలికితీతకు కృషి చేయాలని వీకే కోల్ మైన్స్ సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు గారికి మరియు ఇతర సంబందించిన అధికారులకు తెలియజేస్తూ, రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నుండి బొగ్గు రవాణాకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉత్పత్తి అయిన బొగ్గును రవాణా చేయాలని ఆర్.సి.హెచ్.పి సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిఎం గారితోపాటు ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, వికెసీఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవీ నరసింహారావు, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం ( ఫైనాన్స్) ఈ.బీభత్స, ఏజిఎం (పర్సనల్) జి.వీ మోహన్ రావు, ఏజెంట్ రామ్ భరోస్ మహతో, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు, డిజిఎంలు ఎన్. యోహాన్, జై క్రిస్టఫర్, ఇంచార్జ్ ఆర్.సి.హెచ్.పి అజ్మీర శ్రీనివాస్ వివిధ విభాగాలధిపతులు, అధికారులు పాల్గొన్నారు.